


# విజయభాను




విశాఖపట్నం, శనివారం 02-02-2019 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 42 సంచిక : 123 పేజీలు : 8 వెల : 1 రూపాయి

# జనాకర్షక బడ్జెట్



దిల్లీ: సార్వత్రిక ఎన్నికల ముందు కేంద్రప్రభుత్వం రూపొందించిన చివరి బడ్జెట్‌ను పార్లమెంట్‌లో ప్రవేశపెట్టారు. ఈ బడ్జెట్‌ను తాత్కాలిక ఆర్థిక మంత్రి పీయూష్ గోయల్ ఉదయం 11 గంటలకు లోక్‌సభలో ప్రవేశపెట్టగా, బడ్జెట్ ప్రతుల సూట్‌కేస్‌తో ఆర్థిక శాఖ కార్యాలయం నుంచి బయల్దేరిన పీయూష్ గోయల్ ఆనవాయితీ ప్రకారం రాష్ట్రపతి కార్యాలయానికి వెళ్లి రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్‌ను కలిశారు. అక్కడి నుంచి గోయల్ బృందం పార్లమెంట్‌కు చేరుకుంది. అటు సభ్యులకు అందించే బడ్జెట్ పత్రాలు కూడా పార్లమెంట్‌కు చేరుకున్నాయి.

ఎన్నికల నేపథ్యంలో ఈ బడ్జెట్‌లో పలు రాయితీలు, పథకాలతో కేంద్రప్రభుత్వం ఓటర్లను ఆకర్షించే ప్రయత్నం చేసింది. తాత్కాలిక బడ్జెట్ పరిధిని అతిక్రమించి గ్రామీణ, పట్టణ మధ్య తరగతికి ప్రయోజనం కలిగించే ప్రకటనలు ఉన్నాయి. గ్రామీణాభివృద్ధిలో కీలకమైన ఉపాధి హామీ పథకంపై ప్రభుత్వం దృష్టి పెట్టింది. ఈ పథకానికి 2019-20లో రూ.60 వేల కోట్లు కేటాయించారు. ఆదాయపు పన్నులో పలు మినహాయింపులు ప్రకటించడం కొంత తృప్తినిచ్చింది.

## కేంద్ర బడ్జెట్‌లోని ప్రధానాంశాలు..

## ఎన్డీయే ప్రభుత్వానికి ఇది ఆరో బడ్జెట్

## ఇన్‌చార్జ్ ఆర్థికమంత్రి పీయూష్ గోయల్

### బడ్జెట్ ప్రధానాంశాలు:

- ప్రజల ఆదాయం రెట్టింపు కావాలి
- ఉగ్రవాద, మతవాద రహిత దేశంగా అవతరించాలి
- వృద్ధిరేటు వేగం పుంజుకుంది
- ప్రపంచంలో మనది ఆరో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ
- యూపీఏ హయాంలో ద్రవ్యోల్బణం 10 శాతం దాటింది
- ప్రస్తుతం ద్రవ్యోల్బణం 4.6 శాతానికే పరిమితం
- గత ఏడాది డిసెంబర్‌లో ద్రవ్యోల్బణం 2.19 శాతం మాత్రమే
- సహకార సమాఖ్య వ్యవస్థలో రాష్ట్రాలకు తగిన నిధులిస్తాం
- జీఎస్టీ సహా పన్నుల సంస్కరణలపై దృష్టి
- బ్యాంకుల నిజస్థితిని దేశం ముందుంచాలని ఆర్బీఐని కోరాం
- క్లీన్ బ్యాంకింగ్ మా లక్ష్యం
- రూ.3 లక్షల కోట్ల మొండి బాకీలు వసూలు
- అగ్రవర్ణ పేదలకు 10 శాతం రిజర్వేషన్లు కల్పించాం
- దీనివల్ల విద్యాసంస్థల్లో 2లక్షల సీట్లు పెరుగుతాయి
- గ్రామీణ, పట్టణ అంతరాలను తొలగించడమే ధ్యేయం

తరువాయి 7లో..

## భారత్‌ను అభివృద్ధి పథంలోకి పయనింపజేస్తా



న్యూఢిల్లీ: కేంద్రం ప్రవేశపెట్టిన మధ్యంతర బడ్జెట్ కేవలం ట్రయిలరేనని, ఎన్నికల తర్వాత భారత్‌ను అభివృద్ధి పథంలోకి పయనింపజేస్తామని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. 2019-20 సంవత్సరానికి పీయూష్ గోయల్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై ప్రధాని స్పందిస్తూ, మధ్యతరగతి వర్గం నుంచి కార్మికుల వరకూ, రైతుల అభివృద్ధి నుంచి వ్యాపారుల అభివృద్ధి వరకూ, ఉత్పత్తి రంగం నుంచి ఎంఎస్ఎంఈ రంగం వరకూ, ఆర్థిక వృద్ధి నుంచి న్యూ ఇండియా అభివృద్ధి

తరువాయి 2లో..

## ఇది మాటల గారడీ బడ్జెట్



న్యూఢిల్లీ : కేంద్ర ప్రభుత్వం శుక్రవారం ప్రవేశపెట్టిన తాత్కాలిక బడ్జెట్‌పై కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ గాంధీ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు.

చిన్నకారు రైతులకు సంవత్సరానికి రూ.6,000 ఆదాయం సమకూర్చేందుకు ఆర్థిక మంత్రి పీయూష్ గోయల్ బడ్జెట్‌లో చేసిన ప్రతిపాదనను రాహుల్ దుయ్యబట్టారు. రోజుకు రూ.17 ఇవ్వజూపుతూ రైతులను అవమానిస్తున్నారని మోదీపై రాహుల్ ఓ ట్వీట్‌లో మండిపడ్డారు.

డియర్ నోమో, ఐదేళ్ళ మీ అసమర్థత, అహంకారం మా రైతుల జీవితాలను నాశనం చేశాయి. వాళ్ళకి రోజుకి రూ.17 ఇవ్వడం వాళ్ళు చేసే పనికి, నిలిచిన లక్ష్యానికి అవమానకరం. ఇది చివరి మాటల గారడీ బడ్జెట్ అని రాహుల్ గాంధీ ట్వీట్ చేశారు.

లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో రైతుల ఆగ్రహాన్ని తగ్గించేందుకు

తరువాయి 2లో..

# విభజన హామీలు నెరవేర్చాల్సిందే




అమరావతి: ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా, విభజన చట్టంలోని హామీలను కేంద్ర ప్రభుత్వం అమలుచేయాలని డిమాండ్ చేస్తూ ఏపీలో బంద్ ప్రారంభమైంది. ప్రత్యేకహోదా, విభజన హామీల సాధన సమితి ఇచ్చిన పిలుపు మేరకు శుక్రవారం ఉదయం నుంచే పలు రాజకీయ పార్టీలకు చెందిన నేతలు, కార్యకర్తలు రోడ్లపైకి చేరుకుని బంద్‌లో పాల్గొన్నారు. విశాఖలోని మద్దిలపాలెం జంక్షన్‌లో వామపక్షాలు, విద్యార్థి సంఘాలు నిరసనకు దిగాయి. రైల్వేజోన్, ప్రత్యేక హోదా కోరుతూ చేపట్టిన ఈ బంద్‌కు ప్రజలు మద్దతు ఇవ్వాలని కోరుతూ నినాదాలు చేశారు. ఈ

తరువాయి 2లో..

# బిజెపిపై 'చంద్ర' నిప్పులు

- తెలుగువాళ్లకి పౌరుషం లేదనుకుంటున్నారా?
- రాష్ట్రానికి చేసిన సాయమేంటో చెప్పండి
- దక్షిణాదిలో ఏం అభివృద్ధి చేశారు?
- ఏపీలో ఉంటూ కేంద్రానికి ఊడిగం చేస్తున్నారా?
- బిజెపి ఎమ్మెల్యేలపై సీఎం బాబు ఫైర్



అమరావతి: ఆంధ్రప్రదేశ్‌కు ఇచ్చిన విభజన హామీలను విస్మరించిన కేంద్ర ప్రభుత్వంపై సీఎం చంద్రబాబు అసెంబ్లీ వేదికగా నిప్పులు చెరిగారు. ఎప్పుడూ లేని విధంగా ఆగ్రహం వ్యక్తం చేస్తూ తీవ్ర స్వరంతో మాట్లాడారు. రాష్ట్రానికి చెప్పిన దానికంటే ఎక్కువే చేశామంటూ భాజపా శాసనసభాపక్ష నేత విష్ణు

తరువాయి 2లో..







# కేంద్ర బడ్జెట్‌లో ఉత్తరాంధ్రకు తీరని ద్రోహం



సి.హెచ్.నరసింగరావు

విశాఖపట్నం : 2019-20 సంత్సరానికి శుక్రవారం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్‌లో విశాఖ కేంద్రంగా రైల్వేజోన్, వెనుకబడిన జిల్లాలకు నిధులు కేటాయింపు, ప్రత్యేకహోదా గురిరించి ఒక్క మాట కూడ మాట్లాడకుండా ఉత్తరాంధ్ర ప్రజలకు మోడీ ప్రభుత్వం ద్రోహం చేసింది. గత నాలుగేళ్ళుగా మోసం చేసినట్లే ఇప్పుడు కూడా మోసం చేసింది. బిజెపి వైఖరి వల్ల ఆంధ్రప్రదేశ్ 10ఏళ్ళు వెనక్కి నెట్టబడింది. మొత్తంగా ఈ బడ్జెట్ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేసింది. మోడీ ప్రభుత్వం మరోసారి తెలుగు ప్రజలకు ద్రోహం చేసింది. బిజెపి ప్రభుత్వం గత 5 ఏళు ళ్ళగా ప్రభుత్వరంగ సంస్థలకు తీరని హాని చేసింది. ఈ బడ్జెట్‌లో 80వేల కోట్లు విలువ కలిగిన వాటాలు అమ్ముతామని ప్రకటించింది. బిజెపి ప్రభుత్వం మరలా అధికారంలోకి వస్తే ఒక ప్రభుత్వ రంగ సంస్థ లేకుండా చేస్తారు. అసంఘటిత రంగ కార్మికులకు పెన్షన్ ఇస్తామంటూనే వారిపైనే బీమా భారాన్ని మోపింది. దేశవ్యాప్తంగా నూతన పెన్షన్ విధానాన్ని (సిపిఎస్) రద్దు చేయాలని ఉద్యోగులు, ఉపాధ్యాయులు కోరుతున్నా ప్రభుత్వం దాని గురించి చెప్పకపోవడం అన్యాయం.ఏటా 2 కోట్లు ఉద్యోగాలు కల్పిస్తామని ప్రకటించారు. కొత్త ఉద్యోగాలు లేవు సరికదా ఉన్న ఉద్యోగాలకే మోడీ ప్రభుత్వం ఎసరు పెట్టింది. నోట్లురద్దు వల్ల దాదాపు కోటి 10 లక్షల మంది ఉద్యోగాలను కోల్పోయారు. గత 45 ఏళ్ళలో ఎన్నడూ లేని విధంగా నిరుద్యోగ సమస్య పెరిగిందని స్వయాన ప్రభుత్వం ఏర్పాటు చేసిన నీతిఅయోగ్ నివేదిక ప్రకటించింది. ప్రస్తుతం 6.1% నాకి నిరుద్యోగం పెరిగింది. నిరుద్యోగ సమస్య పరిష్కారానికి చర్యలు శూన్యం. నిరుద్యోగ సమాచారం లేకుండా మోడీ పాలన సాగుతోంది. మొత్తం బడ్జెట్ ఎన్నికల వాగ్ధానాలతో లబ్ధిపొందాలని చూసింది తప్పా మౌళిక సమస్యలు పరిష్కారం కోసం చర్యలు లేవు.

## పరి ఆధ్వర్యంలో ద్రోణంరాజు జన్మదిన వేడుకలు



అనకాపల్లి : జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ద్రోణం రాజు శ్రీనివాస్ జన్మదిన వేడుకలు శుక్రవారం అనకాపల్లిలో ఘనంగా జరిగాయి. రాష్ట్ర సేవాదళ్ ప్రదాన కార్యదర్సి కోరిబిల్లి పరి ఆద్వర్యంలో ఈ వేడుకలు ఘనంగా జరిగాయి. ముందుగా గవరపాలెంలోని తన కార్యాలయంలో కార్యకర్తల మద్య కేక్ కటింగ్ నిర్వహించారు. అనంతరం ఎన్టీఆర్ ఆసుపత్రిలో గర్బిణీలకు రోగులకు, పండ్లు, రొట్లు పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ కార్య కర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## జనసేన చేయూత



అనకాపల్లి : మునగపాక మండలం నాగులాపల్లి గ్రామానికి చెందిన ఒక కుటుంబానికి అనకాపల్లి జనసేన నాయకులు అండగా నిలిచారు. ఆ గ్రామానికి చెందిన ప్రదీప్ అనే వ్యక్తి తన కుమార్తె అనారోగ్యంతో బాధపడుతున్న తరుణంలో ఆమెకు రక్తం అవసరమై, దాని నిమిత్తం అనకాపల్లి జనసేన నాయకులను సంప్రదించారు. సీతారాం సూచనల మేరకు జనసేన సైనికులు మానవతా ద ృక్పథంతో వెనువెంటనే స్పందించిన ఆమెకు అవసరమైన రక్త నిల్వలను సమకూర్చారు. ఈ మేరకు సంబంధిత బ్లడ్ కూపన్ ను శుక్రవారం జనసేన పార్టీ కార్యాలయంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు ఉత్తాడ రామరాజు, దాడి బుజ్జి, దాడి పరదేశినాయుడు, రాజనాల శ్రీకాంత్, గల్లా వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## హెూంగార్డ్సును ఆదుకున్నారు
### డిఐజి పాలరాజుకు ప్రశంసలు



విజయనగరం: జిల్లా ఎస్పీగా పనిచేసి ఉద్యోగోన్నతిపై విశాఖపట్నం రేంజ్ డిఐజిగా బదిలీ అయిన జి. పాలరాజు గారిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హెూంగార్డ్సు సంక్షేమ సంఘం జిల్లా పోలీసు కార్యాలయంలో శుక్రవారం ఘనంగా సన్మానించింది. జిల్లా హెూంగార్డ్సు అధ్యక్షులు మరియు రాష్ట్ర హెూంగార్డ్సు కార్యదర్శి పడగల బంగార్రాజు ఆధ్వర్యంలోని ఈ సన్మాన కార్యక్రమం జరిగింది. జిల్లా హెూంగార్డ్సు సంక్షేమ సంఘం డిఐజి జి. పాలరాజు గారిని సాలువలతోను, పుష్పగుచ్ఛంలతోను సత్కరించి, జ్ఞాపికను బహుకరించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు పడగల బంగార్రాజు మాట్లాడుతూ౼ ఎస్పీగా జిల్లాలో పనిచేసిన కాలంలోపాలరాజు హెూంగార్డ్సు సంక్షేమానికి ఎంతగానో కృషి చేసారన్నారు. ఉద్యోగ విరమణ చేసిన, మరణించిన హెూంగార్డ్సుకుటుంబాలకు ఆర్థి కంగా ఆదుకొనేందుకు హెూంగార్డ్సు ఒక్క రోజు వేతనాన్ని అందే విధంగా చారిత్రక నిర్ణయంను జిల్లాఎస్పీగా ఆయన తీసుకోవడం తాము ఎన్నటికీ మరిచిపోమన్నారు. అంతేకాకుండా, ప్రభుత్వ ఇళ్ళును హెూం గార్డ్సుకు మంజూరు అయ్యే విధంగా చర్యలు చేపడతామని డిఐజి గారు స్పష్టమైన హామీ ఇవ్వడం హెూంగార్డ్సు పట్ల పాలరాజు గారికి గల సానుకూల ధృక్పదాన్ని తెలుపు తుందన్నారు. ఈ కార్యక్రమంలో పడగల బంగార్రాజు, హెూంగార్డ్సుకె. భార్గవి, అర్లీ స్వాతి, బగ్గం దినేష్ కుమార్, సింహాచలం, జగదీష్, మోహన్, గౌరీ శంకర్ మరియు ఇతర హెూంగార్డ్సు పాల్గొన్నారు.

## 52 వ రోజుకు చేరిన దీక్షలు



అనకాపల్లి : అనకాపల్లి మండలం టి. వెంకుపాలెం గ్రామ పరిధిలోని సర్వే నెంబరు 67,68 లో గల భూమిలో సాగు రైతులకు పరిహారం చెల్లించాకే భూములు సేకరించాలనే డిమాండ్ తో జనసేన పార్టీ నియోజకవర్గ నాయకులు కొణతాల సీతారాం చేపట్టిన రిలే దీక్షలు శుక్రవారం నాటికి 52 వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా దీక్షలో పాల్గొన్న రైతులు పలువురు మాట్లాడుతూ ప్రభుత్వం తమను పరిహాసం చేసేందుకు దీక్షలను పట్టించుకోవడం లేదనే అనుమానాలు, ఆవేదన తమలో ఉన్నాయన్నారు.

కానీ దీని ప్రతిఫలం గా ప్రభుత్వం తమ నుంచి తిరిగి అదే తరహాలో బహుమతి తీసుకోవాల్సి ఉంటుందనేది గుర్తుంచుకుంటే మంచిదన్నారు. న్యాయం జరిగే వరకూ సీతారాం ఆధ్వర్యంలో తమ పోరాటం కొనసాగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు షేక్ ఉమర్, దాడి బుజ్జి, దాడి పరదేశినాయుడు, రాజనాల శ్రీకాంత్, గల్లా వినోద్, మళ్ల రాజా, రైతులు కుండల లోవరాజు, ఉరుకూటి అప్పారావు, భరణికాన ముత్యాలు, ఉరుకూటి సింహాద్రి తదితరులు పాల్గొన్నారు.

## అనంతగిరిలో ప్రత్యేక హోదా కోసం ర్యాలీ

అనంతగిరి : మండల కేంద్రం అనంతగిరిలో ప్రత్యేక హోదా కోసం అలాగే విశాఖపట్టణం రైల్వేజోన్ కోసం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ నాయకులు కె.అప్పారావు, జెడ్పీ వైస్ ఛైర్మన్ మాట్లా డుతూ కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌ను అన్నివిధాలా మోసం చేసిందని, చంద్రబాబు ముఖ్యమంత్రిగా అన్ని విధాలా అభివృద్ధి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మోసియ జోగులు, సమర్ధి దొన్ను, తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు అంటిపర్తి బుజ్జి బాబు, సారా దొన్ను. కృష్ణ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అంధుల క్రికెట్ క్రీడకు ఆదరణ పెరుగుతోంది

**- సమిష్టి కృషితోనే ప్రపంచ కప్ సాధించాం: భారత్ కెప్టెన్ అజయ్ కుమార్**

**- నేడు విశాఖలో అంధ క్రికెట్ టి 20 సిరీస్ క్వార్టర్ ఫైనల్**



విశాఖపట్నం : దేశ వ్యాప్తంగా క్రికెట్ కు ఉన్న ప్రాచుర్యం అందరికీ తెలిసిందేనని, అదే క్రమం లో అంధ క్రికెట్ క్రీడకు సైతం ఆదరణ పెరుగుతోందని, భారత క్రికెట్ జట్టు నాయకుడు అజయ్ కుమార్ రెడ్డి తెలిపారు. శుక్రవారం విశాఖ నగరానికి వచ్చిన ఆయన విజెఎఫ్ ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ శనివారం విశాఖ నగరం లోని పోర్ట్ డైమండ్ జూబిలీ మైదానంలో దేశీయ క్రికెట్ పోటీల్లో భాగంగా తమిళనాడుతో జరుగనున్న టీ 20 మ్యాచ్ లో ఆంధ్ర జట్టుకు నాయకునిగా పాల్గొంటున్నట్టు తెలిపారు. భారత క్రికెట్ జట్టు సభ్యులందరి సమిష్టి కృషితోనే ప్రపంచకప్ ను సాధించగలిగామని తెలియచేసారు. రానున్న ప్రపంచ కప్ కు ఇప్పటి నుంచే ఒక ప్రణాళిక ప్రకారం అడుగులు వేస్తున్నామన్నారు. అంతర్జాతీయ పోటీల్లో తాను భారత్ క్రికెట్ జట్టు కు నాయకత్వంతో పాటు, దేశీయ పోటీల్లో ఆంధ్ర ప్రదేశ్ క్రికెట్ జట్టుకు కూడా కెప్టెన్ గా భాద్యతలు అద్వితీయంగా నిర్వహిస్తున్నట్టు వివరించారు. ఆల్ రౌండర్ గా ప్రతిభను ఎప్పటికప్పుడు మెరుగు పరుచుకుంటూ ఉన్నట్టు తెలిపారు.అన్ని తరహాల ఆటలలోనూ భారత క్రికెట్ జట్టు తిరుగులేని అజేయ జట్టుగా నిలిచిందన్నారు. వన్డే, టీ20, తదితర అన్ని తరహాల క్రికెట్ లోనూ విజేతగా నిలిచామన్నారు. ఆంధ్ర జట్టు నాయకునిగానూ సేవలందించానని, తమకు దేశ వ్యాప్తంగా ఆదరణ లభిస్తోందన్నారు. విజెఎఫ్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ భారత దేశ కీర్తిని ఇనుమడింప చేస్తున్న క్రీడాకారులకు, సంస్థలకు మీడియా అన్ని వేళలా సహకారాన్ని అందిస్తున్నదన్నారు. అదేవిధంగా గురుదేవ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మంగళంపల్లి లో నిర్వహిస్తున్న వైద్య సేవా కార్యక్రమాలు అత్యద్భుతమని, పేదలందరికీ కృత్రిమ అవయవాలను అందచేస్తోందన్నారు.గురుదేవ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు జగదీష్ బాబు అందిస్తున్న సహకారం లో భాగంగా ఈ క్రికెట్ మ్యాచ్ ను విశాఖ నగరం లో నిర్వహించడం జరుగుతోందన్నారు. క్రికెట్ మ్యాచ్ ల ప్రతినిధి రాబర్ట్ డేవిడ్ మాట్లాడుతూ టీ20 మ్యాచ్ ల క్వార్టర్ ఫైనల్ మ్యాచ్ విశాఖ లో నిర్వహిస్తున్నామని, తదుపరి సెమి ఫైనల్ మ్యాచ్ కలకత్తాలో జరుగుతుందని తెలిపారు. కేవలం పది రోజుల నిడివి లో విశాఖ లో మ్యాచ్ నిర్వహించేందుకు గురుదేవ చారిటబుల్ ట్రస్ట్ సంపూర్ణ సహకారం అందించిందన్నారు. అజయ్ కుమార్ కెప్టెన్ గా భాద్యతలు చేపట్టిన తర్వాత ప్రపంచ కప్, ఆసియా కప్, శ్రీలంక టూర్, టి 20 తదితర అన్ని తరహాల్లోనూ విజేత గా భారత జట్టు నిలిచిందన్నారు. ప్రపంచ జట్లలోనే బెస్ట్ ఆల్ రౌండర్ గా అజయ్ నిలిచిందన్నారు. శనివారం జరిగే క్వార్టర్ ఫైనల్ మ్యాచ్ ను నగర వాసులందరూ వీక్షించి క్రీడాకారులను ప్రోత్సహించాలన్నారు.గురుదేవ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు జగదీష్ బాబు, సి ఈ ఓ కృష్ణారావు, తదితరులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

## భారత్‌ను అభివృద్ధి పథంలోకి పయనింపజేస్తా

వరకూ, అందర్నీ దృష్టిలో ఉంచుకుని తమ ప్రభుత్వం బడ్జెట్ రూపొందించిందని చెప్పారు. మధ్యతరగతి, ఎగువ మధ్యతరగతి సంక్షేమానికి బడ్జెట్ పెద్దపీట వేసిందన్నారు. తమకు పన్ను మినహాయింపు ఇవ్వాలన్న వారి అభిమతాన్ని నెరవేర్చామని, రూ.5 లక్షల రూపాయల వరకూ ఆదాయం పన్ను నించి మినహాయింపు ఇచ్చామని చెప్పారు. ఎప్పటికప్పుడు వివిధ ప్రభుత్వాలు రైతుల కోసం పలు పథకాలు ప్రవేశపెడుతూ వచ్చినప్పటికీ 2 నుంచి 3 కోట్ల మంది రైతులే ఆ స్కీముల పరిధిలోకి వచ్చారని, అయితే ఇప్పుడు 'పీఎం కిసాన్ సమ్మాన్ నిధి పథకం' కింద సొంతంగా 5 ఎకరాలు, అంతకంటే తక్కువ భూమి ఉన్న 12 కోట్ల మంది రైతులకు ప్రయోజనం చేకూరుతుందని ప్రధాని చెప్పారు.

## అసెంబ్లీ వేదికగా బిజెపిపై 'చంద్ర' నిప్పులు

కుమార్ రాజు చేసిన వ్యాఖ్యలపై సీఎం మండిపడ్డారు. కేంద్రం రాష్ట్రానికి చేసిన సాయమేంటో చెప్పాలంటూ సభలో అందరి ముందూ ఆయన్ను నిలదీశారు. తెలుగువాళ్లకు పౌరుషం లేదనుకున్నారా? అంటూ విష్ణుకుమార్ రాజు, భాజపాపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

**ఎవరికి ఊడిగం చేస్తారు?**

రాష్ట్రం నష్టపోతే ఆవేదన ఉండదా? అని చంద్రబాబు ప్రశ్నించారు. తమిళనాడు, గుజరాత్ రాష్ట్రాలకు ఎన్ని నిధులిచ్చారో.. వాటిని ఒకసారి ఏపీతో పోల్చి చూడాలని సీఎం హితవు పలికారు. ఎవరికోసం నిధులిస్తారు. హైదరాబాద్, చెన్నై, బెంగళూరు, దిల్లీలో ఎన్ని సంస్థలు ఉన్నాయి. ఎవరబ్బ సొమ్ము అనుకుంటున్నారు. వినేవాళ్లు ఉంటే మీ ఇష్ట్రపకారం మాట్లాడతారు. సాధారణ పౌరుడుకి ఉండే ఆసక్తి.. ప్రజాప్రతినిధిగా ఉండే అర్హత మీకు లేదు. రక్తం పొంగిపోతోంది. రాష్ట్రంలో ఎవరికి ఊడిగం చేస్తారు? అడిగేవారు లేరనుకుంటున్నారు. మమ్మల్ని ఏం చేస్తారు? జైల్లో పెడతారా? మీ ఇష్ట ప్రకారం తమాషాలు ఆడుతున్నారు. కొత్త రాష్ట్రం ఏర్పడితే సహకరించాల్సిందిపోయి సిగ్గు వదిలిపెట్టి మాట్లాడుతున్నారు. రాష్ట్రానికి న్యాయం జరిగే వరకూ వదిలిపెట్టం. భాజపా నేతలను తిరగనివ్వం అంటూ తీవ్రస్థాయిలో మండిపడ్డారు.

**వెంకయ్యకు పనిష్మెంటా? ప్రమోషనా?**

భాజపా హయాంలో దక్షిణాది రాష్ట్రాల్లో ఏం అభివృద్ధి చేశారని చంద్రబాబు నిలదీశారు. దక్షిణాది నుంచి ప్రస్తుతం ఏ ఒక్కరైనా కేంద్ర మంత్రిగా ఉన్నారా అంటూ ప్రశ్నించారు. అన్యాయం చేసింది కాక.. తిరిగి తమనే విమర్శిస్తారా అని మండిపడ్డారు. దక్షిణాది నుంచి కేంద్రమంత్రిగా వెంకయ్య నాయుడు ఉండేవారు. వీళ్లు కోపంతో ఆయన్ను కూడా తీసుకెళ్లి ఉపరాష్ట్రపతిని చేసేశారు. అది పనిష్మెంటా.. ప్రమోషనా అనేది దేవుడికే తెలియాలి. దేశంలో దక్షిణాది భాగం కాదా? కాంగ్రెస్ హయాంలోనూ ఉత్తరాది వారు ప్రధానిగా ఉంటే దక్షిణాది వ్యక్తిని రాష్ట్రపతిగా ఉంచడం వంటివి చేసేవారు. ఈశాన్య రాష్ట్రాలతో సహా సముచిత స్థానం ఇచ్చి గౌరవించేవారు. తెలంగాణ నుంచి కేంద్ర మంత్రిగా ఉన్న దత్తాత్రేయను పదవి నుంచి తొలగించారు. కర్ణాటక నుంచి ఉన్న అనంతకుమార్ మృతిచెందారు. ఒక్క సదానంద గౌడ మాత్రమే మిగిలారు. దక్షిణాదిలో ఎంతమంది మంత్రులకు ఎన్ని పోర్ట్‌ఫోలియోలు ఇచ్చారో ఒక్కసారి గుర్తు చేసుకోండి. మనోభావాలను ఎలా కాపాడతారు? ఉపన్యాసాలు ఎలా ఇస్తారు? దక్షిణాదిలో ఖాతా తెరవలేదు. ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం గెలుస్తాం అని చెబుతారు. ఎలా గెలుస్తారు? అశాస్త్రీయ విభజన జరిగింది. దిల్లీలో కేంద్ర మంత్రుల ఇంటింటికీ తిరిగాను. ప్రధాని మోదీ ఎక్కడికొస్తే అక్కడ కలిశాను. న్యాయం చేస్తారనే తిరిగాను. నాకోసం తిరగలేదు. రాష్ట్ర ప్రయోజనాల విషయంలో ఎక్కడా రాజీ పడలేదు. ఈ నేలపై పుట్టిన ప్రతి ఒక్కరూ అంకితభావంతో పనిచేయాలని కోరుతున్నా అని చంద్రబాబు అన్నారు.

## విభజన హామీలు నెరవేర్చాల్సిందే

బంద్‌కు ఆర్టీసీ కార్మిక సంఘాలు మద్దతు ప్రకటించాయి. విజయవాడలోని జవహర్‌లాల్ నెహ్రూ బస్టాండ్ ఎదుట హోదా సాధన సమితి కన్వీనర్ చలసాని శ్రీనివాస్, పీసీసీ అధ్యక్షుడు రఘువీరారెడ్డితో పాటు పలువురు సీపీఐ నేతలు నిరసనకు దిగారు. రాజమహేంద్రవరంలో సీపీఐ, గుంటూరులో కాంగ్రెస్, సీపీఐ ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీ బస్సు సేవలు నిలిచిపోయాయి.

ఈ బంద్‌కు తెదేపా, కాంగ్రెస్, వామపక్షాలతో పాటు ఉద్యోగ, విద్యార్థి, ప్రజా సంఘాలు మద్దతు ప్రకటించాయి. బంద్‌కు సంఘీభావంగా సీఎం చంద్రబాబుతో పాటు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు నల్లబ్యాడ్జీలు ధరించి అసెంబ్లీకి హాజరుకానున్నారు. లారీ ఓనర్స్ అసోసియేషన్, ఛాంబర్ ఆఫ్ కామర్స్, ప్రైవేటు పాఠశాల, కళాశాల సంఘాలు కూడా బంద్‌కు సంఘీభావం తెలిపాయి. బంద్ సందర్భంగా జరిగే ర్యాలీలు, నిరసన ప్రదర్శనల్లో తెదేపా నేతలు నల్ల బ్యాడ్జీలు ధరించి పాల్గొన్నారు. ఉద్యోగులు కూడా నల్లబ్యాడ్జీలతో విధులకు హాజరైనట్లు అమరావతి ఉద్యోగ ఐకాస అధ్యక్షుడు బొప్పరాజు వెంకటేశ్వర్లు ప్రకటించారు. ఏపీఎన్‌జీవో సంఘం బంద్‌కు సంపూర్ణ మద్దతు ప్రకటించింది. బంద్‌కు భాజపా, వైకాపా, జనసేన దూరంగా ఉన్నాయి.

## ఇది మాటల గారడీ బడ్జెట్

నరేంద్ర మోదీ ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నిస్తోంది. 2019-20 బడ్జెట్‌లో పీయూష్ గోయల్ ప్రతిపాదించిన ప్రధాన మంత్రి కిసాన్ పథకంలో భాగంగా ఐదు ఎకరాల కన్నా తక్కువ విస్తీర్ణం భూమి గల చిన్నకారు, సన్నకారు రైతులు సంవత్సరానికి రూ.6,000 లబ్ధి పొందవచ్చు. ఈ పథకం కోసం ప్రభుత్వం రూ.75 వేల కోట్లు ఖర్చు చేయవలసి ఉంటుంది. ఈ సొమ్మును రైతుల బ్యాంకు ఖాతాలకు నేరుగా జమ చేస్తారు. రూ.2,000 చొప్పున మూడు విడతల్లో ఈ సొమ్మును జమ చేస్తారు.

## ప్రత్యేక హెూదా, రైల్వే జోన్‌కై సి.పి.ఐ బంద్ ప్రశాంతం
### - ప్రధాని దిష్టిబొమ్మ దగ్ధం ...

చోడవరం : ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హెూదా, విశాఖ రైల్వేజోన్ కోరుతూ భారకత కమ్యూనిష్టు పార్టీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు శుక్రవారం పట్టణంలో సి.పి.ఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు రెడ్డిపల్లి అప్పలరాజు ఆద్వర్యంలో నిర్వహించిన బంద్ ప్రశాంతంగా కొనసాగింది. కొత్తూరు జంక్షన్ నుండి ఆర్టీసీ కాంప్లెక్స్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఆపై ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద అనుబంధ ప్రజాసంఘాలు మానవహారం నిర్వహించి, ప్రధాని నరేంద్ర మోది అనుసరిస్తున్న ప్రజావ్యతిరేఖ విధానాలను ఎండగడుతూ భారీ నినాదాలు చేసారు. ఈ సందర్భంగా సి.పి.ఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు రెడ్డిపల్లి మాట్లాడుతూ ఎ.పి.కు ప్రత్యేక హెూదా, విశాఖ రైల్వేజోన్, ఉత్తరాంధ్ర జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వాల్సిందిగా డిమాండ్ చేసారు. అలాగే కడప జిల్లాకు ఉక్కు ఫ్యాక్టరీ, గిరిజన విశ్వవిద్యాలయం మంజూరు చేయాలన్నారు. అధికారంలో ఉన్న కేంద్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే తక్షణమే ప్రత్యేక హెూదా ఇవ్వాలన్నారు. అనంతరం ప్రధాని మోది దిష్టిబొమ్మ దగ్ధం చేసారు. ఈ కార్యక్రమంలో బండారు అర్జునరావు, రొంగలి పైడిబాబు, కొండబాబు, మాణిక్యం, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

### అభివృద్ధి ... సంక్షేమానికి మద్య
## సమతుల్యల సాధించిన బడ్జేట్



కాకినాడ : కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన మద్యంతర బడ్జెట్ రైతు, కార్మిక అనుకూల బడ్జెట్ అని వాస్తవానికి మోదీ ప్రభుత్వం ఈ బడ్జెట్ ద్వారా అభివృద్ధి, సంక్షేమానికి మద్య సమతుల్యత సాధించిందని భారతీయ జనతాపార్టీ కాకినాడ అధ్యక్షులు చిట్నీడి శ్రీనివాస్ అన్నారు. ప్రధాన మంత్రి కిసాన్ సమాజ్ యోజన క్రింద 5 ఎకరాల లోపు వ్యవసాయ భూమి ఉన్న చిన్న మద్య తరగతి రైతులకు సం॥రానికి పెట్టుబడి సాయం, ప్రధాన మంత్రి శ్రమయోగి మాన్ ధాన్ ద్వారా నెలకు 60సం॥లు నిండిన అసంఘటిత రంగ కార్మికులకు పరిమితి ప్రిమియం చెల్లింపుతో నెలకు 3వేలు పెన్షన్ వంటి పథకాల ద్వారా మోదీ ప్రభుత్వం రైతు, కార్మిక అనుకూల ప్రభుత్వం భారతీయ జనతా పార్టీ మరోసారి నిరూపించుకొందన్నారు.గ్రామీణ మహిళలకు 8 కోట్ల ఉచిత గ్యాస్ కనక్షన్‌లుమంజూరు, ఎస్సీ,ఎస్టీ సంక్షేమానికి సుమారు76 లక్షల కోట్లు నిధులు కేటాయింపు ద్వారా మోధీ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తుందన్నారు. ఆదాయ పన్ను పరిమితి 5లక్షలకు పెంచడం ద్వారా ఉద్యోగ, మద్యతరగతి వర్గాలకు ఊరట నిచ్చిందన్నారు. అంతే కాకుండ ప్రధాన మంత్రి గ్రామీణ సడక్ యోజన ద్వారా గ్రామాల్లో రోడ్లకు రూ.19 వేల కోట్లు కేటాయించడం, రోజుకు 273 కిలో మీటర్లు జాతీయ రహదారి నిర్మాణం ద్వారాదేశంలో మౌళిక వసతులు మెరుగు పరుస్తూ దేశ అభివీద్ధికి, పారిశ్రామికాభివృద్ధికి సమాన ప్రాధాన్యత ఇచ్చిందన్నారు.

# హోదా ఇస్తామని మోసగించారు



ప్రత్యేక హోదా సమితి తలపెట్టిన రాష్ట్రవ్యాప్త బంద్‌లో భాగంగా పెందుర్తి నాలుగు రోడ్ల కూడలి జంక్షన్ వద్ద తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు బంద్ చేపట్టారు. ప్రధానమంత్రి మోడీకి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ హోదా ఇస్తామని మోసం చేశారని వ్యతిరేకించారు. ఇందులో భాగంగా బండారు అప్పలనాయుడు, పీలా శ్రీనివాసరావు రెడ్డి, నారాయణ, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులను అభినందించిన ఐటిడి ఏపిఓ



పాడేరు: జనవరి 13వ తేదీ నుండి 18వ తేదీ వరకు తెలంగాణా రాష్ట్రం హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలో జరిగిన జాతీయ వాలీబాల్ క్రీడల్లో ఏకల్య పాఠశాల గిరిజన విద్యార్థులు సత్తా చాటారు. 28 రాష్ట్రాలు పాల్గొన్న వాలీబాల్ క్రీడల్లో విశాఖపట్నం జిల్లా జి.కె. వీధి మండలం ఎకలవ్య పాఠశాల విద్యార్థులు పాల్గొని ప్రథమ స్థానంలో నిలిచారు. తుదిపోరులో జార్ఖండ్ రాష్ట్రానికి చెందిన విద్యా ర్థులతో పోటీ పడి గెలుపొందారు. శుక్రవారం ఐటిడి ఏ కార్యాలయంలో ప్రాజెక్టు అధికారిని కలిసి వాలీబాల్ పోటీల్లో గెలిచిన ట్రోఫీని పి. ఓ. డి.కె. బాలాజీ చేతుల మీదగా అందుకున్నారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు అధికారి మాట్లాడుతూ గిరిజన విద్యార్థులు జాతీయ, అంతర్జాతీయ క్రీడల్లో పాల్గొని విశాఖ మన్యానికి మంచి పేరు తీసుకుని రావాలని సూచించారు. గిరిజన క్రీడాకారులను ప్రోత్సహిస్తామన్నారు. క్రీడాకారులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పిస్తామన్నారు. వాలీబాల్ క్రీడాకారులు జె. అభిషేక్, ఎం.వెంకటగిరి, పి.రాంప్రసాద్, ఎస్. ఆమోస్, కె.కిషోర్ కుమార్ , కె.రాజకుమార్లను అభినందించారు. వాలీబాల్ క్రీడల్లో గెలుపొందిన క్రీడాకారులు (7గురు)కి ఫాస్ట్ ట్రాక్ వాచీలను, బూట్లు, నీపాడ్స్ అందించాలని ఐటిడి ఏ సహాయ అకౌంట్స్ అధికారి వేగి అప్పారావును ఆదేశించారు. ఏకలవ్యపాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడుని పి. ఓ. అభినందించారు.

ఈ కార్యక్రమములో సబ్ కలెక్టర్ డా. వేంకటేశ్వర్ సంజామల, కళాశాల ప్రిన్సిపాల్ ఎం.వి. రమణారావు, పి.డి.జె.మన్మధరావు, ఆర్థిక శాస్త్రం లెక్చరర్ ఎ.శంకరరావు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఏస్డీఐ ద్వారా భోగాపురంలో విదేశీ ఉపాధికల్పనకై శిక్షణ కేంద్రం

విశాఖపట్నంః ఎనిమిది ప్రభుత్వరంగ ఇంధన సంస్థలు హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ వారి నేతృత్వంలో అరిలోవ, విశాఖపట్నంలో నెలకొల్పిన స్కిల్ డెవలప్ మెంట్ ఇన్స్టిట్యూట్ వివిధ వర్గాల అవసరాలకు అణుగుణంగా శాఖోపశాఖలుగా విస్తరిస్తోంది. ఇప్పటికే అరిలోవ ప్రాంగణంతో పాటు ఏడు ప్రాంతాలలో అనుబంధ కేంద్రాలను ఏర్పాటు చేసింది. ఇందులో భాగంగా విదేశాలలో ఉపాధి కల్పనకు అనుగుణమైన ఫిట్టరు, వెల్డరు లాంటి 3 నెలల వ్యవధి గల కోర్సులలో శిక్షణ ఇచ్చేందుకై భోగాపురంలో ఏడాదికి 500 మందికి ఉచిత భోజన, వసతి సదుపాయం కల్పిస్తూ శిక్షణా కేంద్రాన్ని ఏర్పాటుచేసింది. ఇందులో భాగంగా ఓవర్సీస్ మేన్ పవర్ కార్పొరేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ తో ను, వనిత స్కిల్ డెవల్ప్ మెంట్ ప్రొవైడర్స్ సంస్థ తోను అవగాహన ఒప్పందాలను కుదుర్చుకుంది. ఈ నెల 20 నుండి కోర్సులు ప్రారంభిస్తున్న సందర్భంగా పదవ తరగతి పాసై 18 ఏళ్ళు నిండిన అభ్యర్థులు 9290895161 లేక 8985883388 నంబర్లలో ఫోన్ చేసి పేర్లు నమోదు చేసుకోవచ్చని ఇన్స్టిట్యూట్ ప్రిన్సిపాల్ సి.వి.నరసింహ దాసు ఒక ప్రకటనలో తెలియజేశారు. శిక్షణ పూర్తైన తర్వాత వివిధ విదేశీ కంపెనీలలో ఉద్యోగావకాశాలు చూప బడతాయని, వీసా మరియు విదేశీ ప్రయాణ ఖర్చులు మాత్రం అభ్యర్థులే భరించాల్సి వుంటుందని ఆయన అన్నారు.

## ఇది చారిత్రాత్మక బడ్జెట్

- చిన్న, సన్నకారు రైతులకు ఊరట
- వార్షిక ఆదాయపు పన్ను 5 లక్షలకు పెంపు
- నగర బీజేపీ అధ్యక్షుడు నాగేంద్ర

విశాఖ సిటీః శుక్రవారం పార్లమెంటులో ప్రవేశపెట్టిన మధ్యంతర కేంద్ర బడ్జెట్టు చారిత్రాత్మకమైన బడ్జెట్టుగా నగర బీజేపీ అధ్యక్షుడు వీ నాగేంద్ర పేర్కొన్నారు. 5 ఎకరాల లోపు పొలం ఉన్న చిన్న మరియు సన్నకారు రైతులకు ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి ద్వారా నేరుగా వారి బ్యాంకు ఖాతాలలోకి సంవత్సరానికి 6 వేల రూపాయలు బదిలీ చేయటం ఒక సాహసోపేతమైన నిర్ణయంగా పేర్కొంటూ అందులో భాగంగా మొదటి విడతగా 2 వేల రూపాయలు ఈ ఆర్థిక సంవత్సరంలోనే లభించనుందని తెలియజేసారు. ఆదాయ పన్ను పరిమితిని వార్షిక ఆదాయం 5 లక్షల వరకు పెంచుతూ నిర్ణయం తీసుకొని మధ్య తరగతి మరియు ఉద్యోగుల హృదయాలలో సుస్థిరమైన స్థానాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పొందారని తెలియజేసారు. ప్రధానమంత్రి వీటితో పాటుగా అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి కొరకు, సంక్షేమం కొరకు బడ్జెట్‌లో పలు నిర్ణయాలు తీసుకున్నారని, అలాగే ఎన్నడూ లేని విధంగా దేశ రక్షణ కొరకు బడ్జెట్టులో 3 లక్షల కోట్లు కేటాయించడం దేశ రక్షణపై బీజేపీ ప్రభుత్వ శ్రద్ధకు నిదర్శనంగా పేర్కొన్నారు.

# కేంద్ర బడ్జెట్‌లో ఏపీ ఊసేలేదు

### సిపిఎం జిల్లా కార్యదర్శి కె.లోకనాథం

విశాఖపట్నంః 2019-20 సంత్సరానికి శుక్రవారం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన ఓట్ ఆన్ బడ్జెట్ రాష్ట్ర ప్రజలకు తీవ్ర నిరాశ మిగిల్చిందని సిపిఎం జిల్లా కార్యదర్శి కె.లోకనాథం విమర్శించారు. ఈ బడ్జెట్‌లో వూకదంపుడు ప్రసంగమే తప్ప ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి ఊసేలేదు. ప్రత్యేక రైల్వే జోన్ గురించి ఒక్క మాట కూడ మాట్లాడలేదు. వెనుకబడిన రాయలసీమ, ఉత్తరాంధ్ర జిల్లాలకు నిధులు కేటాయింపులు లేవు. మరోసారి మోడీ ప్రభుత్వం తెలుగు ప్రజలకు ద్రోహం చేసింది.

కేంద్రంలోని బిజెపి, రాష్ట్రంలోని చంద్రబాబు ఎన్నికల ముందు విశాఖకు ప్రత్యేక రైల్వేజోన్ చేస్తామని హామీనిచ్చారు. కాని ఆర్థిక శాఖా మంత్రి ప్రసంగంలో రైల్వేజోన్ ప్రస్తావనే లేదంటే విశాఖ ప్రజలను మరోసారి మోసం చేయడమే. 5 ఎకరాల్లోపు రైతులకు సంవత్సరానికి రూ.6వేలు ఆర్థిక సహాయాన్ని ప్రకటించింది. ఈ ఎన్నికల జిమ్మిక్కులు ఎవ్వరూ నమ్మరు. అసంఘటిత రంగ కార్మికులకు పెన్షన్ ఇస్తామంటూనే వారిపైనే బీమా భారాన్ని మోపింది. దేశవ్యాప్తంగా నూతన పెన్షన్ విధానాన్ని (సిపిఎస్) రద్దు చేయాలని ఉద్యోగులు, ఉపాధ్యాయులు కోరుతున్నా ప్రభుత్వం దాని గురించి చెప్పకపోవడం అన్యాయం. నిరుద్యోగ సమస్య పరిష్కారానికి చర్యలు శూన్యం. మొత్తంగా బడ్జెట్ చూస్తే చెప్పేది ఎక్కువ చేసింది తక్కువ. బడ్జెట్ ఉపన్యాసం అంతా అబద్దాలుగానే వుంది. ఎన్నికల యావ తప్ప ప్రజలధ్యాస లేదు.

## యుపిఎస్‌సిని సజావుగా నిర్వహించండి



విశాఖపట్నం: ఈ నెల 3వ తేది ఆదివారం యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యు పి ఎస్ సి) కంబైన్డ్ డిఫెన్స్ సర్వీసెస్ పరీక్షలు జరగనున్నందున, పరీక్షలు నిర్వహిస్తున్న కళాశాలలలో అన్ని రకాల మౌళిక వసతులతో పాటు ఎటువంటి లోటుపాట్లు లేకుండా సజావుగా నిర్వహించాల్సిందిగా జిల్లా రెవెన్యూ అధికారి చంద్ర శేఖర రెడ్డి, సంబంధిత అధికారులను కోరారు. శుక్రవారం ఉదయం కలెక్టర్ కార్యాలయ సమావేశమందిరంలో పరీక్షలు నిర్వహణ ఏర్పాట్లపై కో ఆర్డినేషన్ కమిటి సమావేశాన్ని నిర్వహించారు. యుపిఎస్‌సి కంబైన్డ్ డిఫెన్స్ సర్వీసెస్ పరీక్షలు ఆదివారం మూడు సెషన్స్‌లో జరుగునని మొదటి సెషన్ పేపరు 1 ఉదయం 9 గంటల నుండి 11 గంటల వరకు, రెండవ సెషన్ పేపరు 2 మధ్యాహ్నం 12 గంటల నుండి 2 గంటల వరకు, మూడవ సెషన్ పేపరు 3 మధ్యాహ్నం 3 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు జరుగుతున్నదన్నారు. 10 పరీక్షా కేంద్రాలు, కళాశాలలలో) సుమారు 3489 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరు కానున్నారన్నారు. ఈ పరీక్షలకు కో ఆర్డినేటింగ్ సూపర్ వైజరుగా తాను వ్యవహరిస్తున్నానని, తనిఖీ అధికారిగా న్యూడిల్లీకి చెందిన యు పి ఎస్ ఇ అధికారి తారాచంద్ కనోజియా ఉంటారని, అదే విధంగా లోకల్‌గా 10 మంది తనిఖీ అధికారులు పర్యవేక్షిస్తారన్నారు. పరీక్షలకు సంబందించి అభ్యర్థులు పరీక్షా కేంద్రాలకు గంట ముందుగా హాజరు కావల్సి ఉంటుందని, ఎటువంటి ఎలక్ట్రానిక్ వస్తువులను అనుమతించబడవని అన్నారు. పరీక్షా కేంద్రాలలో జామర్లను ఏర్పాటుతో పాటు అభ్యర్థులను చెక్ చేసేందుకు ఫ్రిస్కింగ్ టీమ్ ను ఏర్పాటు చేయాలన్నారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో జెరాక్స్ కేంద్రాలను మూసివేయాలన్నారు. అన్ని పరీక్షా కేంద్రాల వద్ద ఎటువంటి గొడవలు జరగకుండా పటిష్టమైన పోలీసు బందోబస్తును ఏర్పాటు చేయాల్సిందిగా పోలీస్ అధికారులను కోరారు. పరీక్షా కేంద్రాలలో విద్యుత్తుకు అంతరాయం లేకుండా చూడాల్సిందిగా ట్రాన్స్ కో అధికారులను ఆదేశించారు. త్రాగునీరు శానిటేషన్ సౌకర్యాలను కల్పించడంతో పాటు పరీక్ష కేంద్రంలో టేబుల్స్, ఫ్యాన్ లు, లైటులు, వెంటిలేషన్ ఉండే విధంగా చూడాలన్నారు.

ఈ సమావేశంలో కలెక్టరేట్ సూపరింటెండెంట్ రత్నం, పోలీస్, రెవెన్యూ, ట్రాన్స్ కో , కళాశాలల ప్రతినిధులు పాల్గొన్నారు.

## డయల్ యువర్ వర్సిటీకి స్పందన

### విద్యార్థుల సందేహాలకు సమాధానమిచ్చిన వీసీ



ఆంధ్రవిశ్వకళాపరిషత్ః ఆంధ్రవిశ్వవిద్యాలయంలో ప్రతీ నెల మొదటి శుక్రవారం నిర్వహించే డయల్ యువర్ యూనివర్సిటీకి మంచి స్పందన లభించింది. ఉదయం వర్సిటీ వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు స్వయంగా విద్యార్థుల సందేహాలకు సమాధానాలు ఇచ్చారు. విద్యార్థులు పరీక్షలు, సర్టిఫికేట్ల జారీ, దూరవిద్య ప్రవేశాలు, దూరవిద్య సర్టిఫికేట్ల జారీ తదితర అంశాలపై 26 మంది ఫోన్‌లో తమ సందేహాలను వ్యక్తం చేశారు. కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య ఎం.ప్రసాద రావు, రిజిస్ట్రార్ ఆచార్య కె.నిరంజన్, డీన్‌లు ఆచార్య ఎం.వి.ఆర్ రాజు, పి.హరి ప్రకాష్, కె.చంద్రమౌళి, ప్రవేశాల సంచాలకులు నిమ్మ వెంకట రావు, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఎస్.వి సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆధునిక క్లోజ్‌డ్ కంపేక్షన్ చెత్తకు పరిష్కారం

- చెత్త బదిలీ కేంద్రాన్ని దుర్వాసన లేకుండా కాలుష్యరహితంగా ఏర్పాటు
- రూ.8.49 కోట్లు మున్సిపల్ పరిపాలన నిధులు మంజూరు
- విశాఖ తూర్పు శాసనసభ్యుడు వెలగపూడి రామక్రిష్ణబాబు



విశాఖపట్నం: ముడసర్లోవలో రూ.8.49 కోట్లతో ఆధునిక క్లోజ్‌డ్ కంపేక్షన్ విధానం ద్వారా దుర్వాసన, కాలుష్యం రహితంగా బహిరంగ చెత్త బదిలీ కేంద్రం దోహదపడుతుందని విశాఖ తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు వెలగపూడి రామక్రిష్ణబాబు పేర్కొన్నారు. ముడసర్లోవలో చెత్త బదిలీ కేంద్రాన్ని అభివృద్ధి చేయడానికి శుక్రవారం ఆయన శంకుస్థాపన గావించారు. క్లోజ్‌డ్ కంపేక్షన్ విధానం వలన బహిరంగ చెత్త నిర్వహణకు స్వస్తి చెప్పడం ద్వారా వాతావరణ కాలుష్యం, దుర్వాసన అరికట్టడమే కాకుండా రోజుకు 300 టన్నులు కెపాసిటీతో పనిచేస్తుందని పేర్కొన్నారు.

కార్యక్రమానికి ఆధ్యక్షతవహించిన అదనపు కమిషనర్ (జనరల్) జివివియస్ మూర్తి మాట్లాడుతూ విశాఖనగరం స్మార్ట్‌సిటీగా, స్వచ్ఛ సిటిగా గుర్తింపు పొందినట్లు వెల్లడించారు. మరింత పరిశుభ్రతకు ఆధునిక యంత్రాల వినియోగం దోహదపడుతుందని అభిప్రాయ పడ్డారు.

సి.యం.ఓ.హెచ్ డా.ఏ.హేమంత్ యంత్రం పనితీరును గురించి వివరించారు.

కార్యక్రమంలో జోనల్ కమిషనర్ సన్యాసినాయుడు, ఇఇ ఉదయ్‌కుమార్, మెకానికల్ ఇ.ఇ రాయల్ బాబు, ఏ.యం.ఓ.హెచ్ డా.యస్ జయరాం, మాజీ కార్పొరేటర్ ఒమ్మి సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు.

## దండుబజార్ పాఠశాలకు మహర్దశ


రూ. 4.65 కోట్లతో స్మార్ట్ పాఠశాలగా మార్పు .. జీ ప్లస్ 3 భవనం, 22 తరగతి గదులు
అత్యాధునిక సౌకర్యాలు, ఆట స్థలం .. ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్



విశాఖపట్నం సిటీః దక్షిణం 20వ వార్డు, దండుబజార్ జీవీఎంసీ పాఠశాలకు మహర్దశ తీసుకురానున్నామని దక్షిణ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ ప్రకటించారు. రూ. 4.65 కోట్లతో స్మార్ట్ పాఠశాలగా తీర్చిదిద్దుతున్నట్లు వెల్లడించారు. అత్యాధునిక సౌకర్యాలతో పాటు విశాలమైన ఆటస్థలం కూడా అందుబాటులోకి తీసుకు వస్తున్నట్లు తెలియజేశారు. జి ప్లస్ 3 భవనంలో విశాలమైన 22 తరగతి గదులు ఉంటాయని, వివరించారు. భవన నిర్మాణ పనులకు ఆయన శుక్రవారం శంకుస్థాపన చేశారు. పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేస్తామని తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నాలుగేళ్లలో ప్రభుత్వ పాఠశాలల పరిస్థితి పూర్తిగా మారిపోయిందన్నారు. కార్పొరేట్ పాఠశాలలను మించి సదుపాయాలు, చదువులు ఉంటాయన్నారు. ప్రభుత్వ పాఠశాలలో సీటుకోసం పోటీ పడి చదివే స్థితికి తీసుకువచ్చామన్నారు. విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి ఉన్నత శిఖరాల నధిరోహించాలని హితవు పలికారు. ఉన్నత శిఖరాలను నిర్దేశించుకుని సాధించుకోవడం కోసం పట్టుదలతో శ్రమిం చాలన్నారు. జ్ఞానమే పెట్టుబడి అని విద్యార్థులకు సూచన చేశారు.

## సర్వజన ఆమోదయోగ్యమైన బడ్జెట్

### ప్రొఫెసర్ ఎస్.ఎస్.ప్రసాదరావు



విశాఖపట్నం : రానున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని రూపొందించిన కేంద్ర బడ్జెట్ సర్వజన ఆమోదయోగ్యమైనదిగా ఉంది. దేశంలోని వ్యవసాయ రంగం, మత్స్య ఉత్పత్తులు, పశుసంపద వృద్ధికి సహకరించే పలు పథకాలను కేంద్ర మంత్రి పియూష్ గోయిల్ బడ్జెట్‌లో ప్రకటించడం హర్షణీయం. ముద్రా రణాలతో పాటు స్టార్టప్‌లను ప్రోత్సహించడానికి బడ్జెట్‌లో ప్రత్యేక కేటాయింపు యువతను ఉపాధి మార్గాల వైపు నడిపించేదిగా ఉంది. రక్షణ రంగానికి మూడు లక్షల కోట్ల రూపాయలు కేటాయింపు ఇదే ప్రథమం. అలాగే రైల్వేలు, వైమానికి రంగాలకు ప్రత్యేక గుర్తింపు ఇవ్వడం రవాణా రంగంలో మెరుగైన సేవలు ఆశించవచ్చు.

## కేంద్ర బడ్జెట్‌పై గీతం ప్రొఫెసర్ల స్పందన

### గ్రామిణ ప్రజలు, మధ్య తరగతి లక్ష్యంగా కేంద్ర బడ్జెట్

### డాక్టర్ రాధారఘురామ పాత్రిని



విశాఖపట్నం : దేశంలోని గ్రామీణ ప్రజలను, మధ్య తరగతి వారిని ప్రధానంగా దృష్టిలో ఉంచుకుని కేంద్ర ఆర్థిక మంత్రి పియుష్ గోయిల్ నూతన బడ్జెట్‌ను ప్రకటించినట్లుగా అర్థమవుతుంది. ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి కింద దేశంలోని చిన్న, సన్నకారు రైతుల బ్యాంకు ఖాతాలో ఏటా ఆరువేల రూపాయలు జమ చేయాలన్న నిర్ణయం ద్వారా 12 కోట్ల మంది రైతులకు లబ్ధి చేకురుతుంది.

ఉపాధి మార్గాలు పెరిగి, నెలసరి వేతనాలలో వృద్ధిని దృష్టిలో ఉంచుకుని మద్యతరగతి వర్గాలకు ఆదాయపు పన్ను పరిమితి పెంచడం మంచి ఆలోచనగా చెప్పవచ్చు. కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ ద్వారా చిన్న మద్యతరహ పరిశ్రమలు, టెక్స్‌టైలన్స్ పరిశ్రమకు ఊరట లభించింది.

2030 నాటికి పెట్రోలయం ఉత్ప త్తుల దిగుమతి శాతాన్ని తగ్గించడానికి ఎలక్ట్రిక్ వాహనాల పై, విద్యుత్తు నిలవ ఉపకరణాలపై ప్రత్యేక రాయితీ ఇవ్వడం మంచి పరిణామం అని తెలిపారు.

## బడ్జెట్‌పై టిఎస్సార్ స్పందన

విశాఖపట్నం : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్‌కు ఎలాంటి కేటాయింపులు కనిపించలేదు. రైల్వేజోన్ ఊసే లేకపోవడం విచారకరం.ఇన్నాళ్ల రైతులను ఇబ్బందులకు గురిచేసిన ప్రభుత్వం ఇప్పుడుతాయిలాలు ప్రకటించడం ఎన్నికల నేపథ్యంలో ఓట్లు కోసమేనని అర్థమవుతుంది. ఆదాయపు పన్ను పరిధి పెంపు కూడా రాజకీయ జిమ్మిక్కే. ఎన్నికల సందర్భంగా తాయిలాలు ప్రకటించారు తప్ప సామాన్య ప్రజలకు లబ్ధి చేకూర్చేలా బడ్జెట్ రూపకల్పన లేదని రాజ్యసభ సభ్యులు టి.సుబ్బరామిరెడ్డి తెలిపారు.

## పారిశ్రామిక ప్రాంతంలో బంద్ పాక్షికం

### యధావిధిగా కొనసాగిన సంస్థలు

ములగాడ: పారిశ్రామిక ప్రాంతంలో మల్కాపురంలో సిపిఐ సిపిఎం కాంగ్రెస్ పార్టీలు కలిసి చేసిన రాష్ట్ర బంద్ శుక్రవారం ప్రత్యేక హోదా సాధన విభజన హామీలు అమలుపై చేపట్టిన రాష్ట్ర బంద్ తూతూమంత్రంగా సాగింది ముందుగా ప్రచారం లేకపోవడం వల్ల గాని ఇతర కారణాల వల్ల గానీ పార్టీలు నాయకులు ముందుకు రాకపోవడంతో బంద్ పాక్షికంగా కొనసాగింది వివిధ ప్రభుత్వ సంస్థలు ప్రైవేటు సంస్థలు బ్యాంకులు స్కూల్స్ యదా విధిగా కొనసాగాయి హలో రవాణా విషయం లోకి వస్తే ఆర్టీసీ బస్సులు ఇతర వాహనాలు ఎప్పటిలాగే తిరిగాయి దీని బట్టి చూస్తే పారిశ్రామిక ప్రాంతంలో బంద్ పాక్షికం చెప్పవచ్చు.

## హోదాతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం అని తెలుగుదేశం పార్టీ నాయకుల నినాదాలు



ములగాడ : పారిశ్రామిక ప్రాంతం అన్ని వార్డుల నాయకులు శ్రీహరిపురం గణేష్ మందిరం ప్రధాన కూడలి వద్ద శుక్రవారం ప్రత్యేక హోదా కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి వామపక్ష నాయకులు కలిసి తలపెట్టిన రాష్ట్ర వ్యాప్తంగా బంద్ ను చేపట్టారు తెలుగుదేశం పార్టీ నాయకులు నల్ల బ్యాడ్జీలు ధరించి ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక హోదా ఇవ్వాలని విశాఖ రైల్వే జోన్ ఏర్పాటు చేయాలని మరియు కేంద్ర ప్రభుత్వం చివరి బడ్జెట్ సందర్భంగా ఏపీకి న్యాయం చేయాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ వార్డు అధ్యక్షులు పిల్ల అచ్చు బాబు మజ్జి సోమేశ్ కోరాడ శ్రీను వంశీ కిషోర్ యాదవ్ 49 వ వార్డు ఉపాధ్యక్షులు మజ్జి మాల నాయుడు తెలుగుదేశం పార్టీ నాయకులు కాకి పోలిరెడ్డి జెర్రిపోతుల నర్సింగ్ రావు రేవల్ల సత్యనారాయణ జయశంకర్ డేవిడ్ ఆడారి రాజు కొత్తపల్లి ప్రభావతి మద్దాల స్వర్ణలత మజ్జి శ్యామల మహేష్ సన్యాసిరావు మరియు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# విజయభాను

## సంపాదకీయం

## చైతన్యం అభినందనీయం

పంచాయతీ ఎన్నికల సందర్భంగా తెలంగాణ గ్రామీణ ప్రజలు ప్రదర్శించిన చైతన్యం అభినందనీయం. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 29 జిల్లాల్లో మూడు విడుతలలో సగటున 86.67 శాతం పోలింగ్ జరుగడం విశేషం. ప్రజలు భారీ ఎత్తున పాల్గొన్న ఈ ఎన్నికల్లో తెలంగాణ ఏకైక రాజకీయశక్తిగా ప్రజల మన్ననలు అందుకున్న టీఆర్ఎస్ ప్రభంజనం స్పష్టంగా కనబడింది. పంచాయతీ ఎన్నికలు పార్టీ రహితంగా జరిగేవే అయినప్పటికీ, అనేక పంచాయితీలలో టీఆర్ఎస్‌కు చెందిన నాయకులే గెలుపొందడం కేసీఆర్ పట్ల ప్రజల్లో ఉన్న అభిమానానికి సూచిక. అసెంబ్లీ ఎన్నికల ముందు టీఆర్ఎస్‌కు వ్యతిరేకంగా జోస్యాలు చెప్పి బొక్కాబోర్ల పడ్డ బోగస్ సర్వేబాబులు పంచాయతీ ఎన్నికల ఫలితాలను కూడా జీర్ణించుకోలేకపోవడంలో ఆశ్చర్యమేమీ లేదు. లగడపాటి వంటివారు ఎంత చొక్కాలు చింపుకున్నా తెలంగాణ ప్రజల అస్తిత్వ చైతన్యం చెక్కుచెదరలేదన్నది మరోసారి రుజువైంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మొదటిసారిగా జరిగిన ఈ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో రాష్ట్రంలోని ఏ మూలన కూడా ఏ మాత్రం ఉద్రిక్తత లు పొడసూపకపోవడం గర్వించదగిన విషయం. ఒకప్పుడు ఎన్నికలంటేనే అనేక ప్రాంతాలు ఉద్రిక్తంగా మారేవి. ప్రజాస్వామ్య ప్రక్రియను నామమాత్రంగానైనా అమలుచేయడానికి పోలీసులు ఊరూరా కావలి కాసేవారు. ఇనుప బూట్ల చప్పుళ్ళ మధ్య ప్రజలు ఓటు వేయాలన్నా, మానుకోవాలన్నా గజగజలాడేవారు. ఎన్నికల విధులకు వెళ్ళిన ఉద్యోగులు తిరిగి వచ్చేవరకు వాళ్ల కుటుంబసభ్యులు గుండెలు అరచేతిలో పెట్టుకొని భయపడుకుంటూ ఎదురుచూసేవారు.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే మావోయిస్టులు చెలరేగిపోతారంటూ దుష్ప్రచారం చేసినవారికి తెలంగాణ ప్రజలు అహింసా యుతమైన దీటైన జవాబిచ్చారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రాజకీ య సంస్కృతిలో కూడా చాలా మార్పు వచ్చిం ది. ఒకప్పుడు పరాయి పాలకులు ప్రజల సమస్యలు పరిష్కరించకుండా, భిన్నవర్గాల మధ్య విద్వేషాలను పెంచిపోషించడం ద్వారా ఎన్నిక ల్లో లబ్ధి పొందేవారు. దీని పర్యవసానంగా ఎన్నికల సందర్భంగా ఘర్షణపూరిత వాతావర ణం ఉండేది. పంచాయతీ ఎన్నికల్లో అయితే ఊరూరా గొడవలు సాగేవి. ఆ స్పర్థలు ఎన్నికలు జరిగిన తర్వాత కూడా కొనసాగేవి. కానీ తెలంగాణ ప్రజలు స్వపరిపాలనలో సరికొత్త సౌహార్ద్ర సంస్కృతిని నెలకొల్పుకున్నారు. అనేక గ్రామాల్లో ఏకగ్రీవ ఎన్నికలు సాగాయి. ప్రభు త్వం కూడా కక్షలు కార్పణ్యాలు పెరుగకుండా, ఏకగ్రీవ ఎన్నికలను ప్రోత్సహించడం ప్రశంసనీయం. కొన్ని గ్రామాల్లో ఒకేపార్టీ నుంచి ఇద్ద రు ముగ్గురు పోటీ చేశారు. చాలాచోట్ల భిన్నపా ర్టీల మధ్య పోటీ సాగింది. అయినా ఈ పోటీలు స్నేహపూర్వకంగా సాగాయే తప్ప, విద్వేషం రగలలేదు. గతంలో గ్రామాలకు దగ్గరగా ఉన్న అనేక పల్లెలకు సొంత పంచాయతీలు లేకపోవడం వల్ల అభివృద్ధిలో భాగస్వామ్యం ఉండకపోయేది. ప్రధాన గ్రామంలోని పెద్దలు ఈ పల్లెలను పట్టించుకోలేకపోయేవారు. స్వపరిపాలనను అట్టడుగుస్థాయికి తీసుకుపోవాలని భావించిన రాష్ట్ర ప్రభుత్వం ఈ మేరకు, దాదాపు నాలుగువేల కొత్త పంచాయతీలను ఏర్పాటుచేసింది. అంతంత మాత్రం జనాభా ఉన్న చిన్న తండాలు కూడా పంచాయతీలుగా మారిపోయాయి.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడి, స్థానిక రాజకీయశక్తి అధికారానికి రావడం వల్ల లభించిన ఫలితమిది. పంచాయతీలకు విశేషాధికారాలను దత్తం చేయాలని పార్లమెంట్ చట్టం చేసినా, ఆచరణలో ఇప్పటివరకు ఏ రాష్ట్ర ప్రభుత్వమూ పూర్తిగా అధికారాలను బదలాయించలేదు. పంచాయతీలను రాజకీయంగా ఉపయోగించుకున్నాయే తప్ప, గ్రామ స్వరాజ్య స్ఫూర్తిని ప్రదర్శించలేదు. కానీ ముఖ్యమంత్రి కేసీఆర్ గ్రామాలకు అధికారాలు, విధులను అప్పగించాలనే దృఢనిశ్చయం తో ఉన్నారు. భారీగా నిధుల కేటాయింపు ఉన్నప్పటికీ, సొంతంగా వనరులు సమకూర్చుకోవడం అలవరుచుకోవాలె. పంచాయతీ సర్పంచ్‌ల కు శిక్షణ కార్యక్రమాలు చేపట్టడానికి ఏర్పాట్లు వేగంగా సాగుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి గ్రామానికి మంచినీటితో పాటు, ఆప్టిక్ ఫైబర్ కేబుల్ సౌకర్యాన్ని కల్పిస్తున్నది. ప్రతి పంచాయతీలో కంప్యూటర్ తప్పనిసరి. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకోవడంతో పాటు, గ్రామసభల ద్వారా అచ్చమైన ప్రత్యక్ష ప్రజాస్వామ్యాన్ని గ్రామస్థాయిలో నెలకొల్పడం కొత్త ప్రజాప్రతినిధుల బాధ్యత. తెలంగాణ ఏర్పడిన తర్వాత గ్రామాలకు సంక్షేమ, అభివృద్ధి పథకా ల రూపంలో భారీగా నిధులు ప్రవహిస్తున్నాయి. కులవృత్తులకు, వ్యవసాయానికి ప్రోత్సాహం లభిస్తుండటంతో గ్రామాలు సంపన్నమవుతున్నాయి. ఇక తమ గ్రామాలను ఉన్నతంగా తీర్చుకోవడం ప్రజల చైతన్యం ఐకమత్యంపై ఆధారపడి ఉంటుంది.



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలిగా నియమితులైన పేడాడ రమణి కుమారి శుక్రవారం ఢిల్లీ కేంద్ర పార్టీ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. అనంతరం పేడాడ రమణి కుమారి ఆలిండియా మహిళా కాంగ్రెస్ ప్రెసిడెంట్ సుష్మిత దేవ్ మరియు ఆలిండియా మహిళా కాంగ్రెస్ సెక్రటరీ, ఏపీ ఇన్‌ఛార్జి సుధా రామకృష్ణన్‌ను మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. తనపై నమ్మకంతో పార్టీకి చేసిన సేవలను గుర్తించి అధిష్టానం తనకు సూచించిన బాధ్యతలను సక్రమంగా నిర్వరిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగాన్ని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని ఆమె అన్నారు. రాబోయే రోజుల్లో మహిళలే కాంగ్రెస్ పార్టీకి అండదండలుగా నిలిచి పార్టీని అధికారంలోకి తీసుకువచ్చేందుకు అహర్నిశలు కృషి చేసస్తామని ఆమె తెలియజేశారు.

# ఎన్నికల తాయిలాలకు...ఓట్లు రాలవు

## దేశం పార్టీ పై వైయస్సార్ ధ్వజం



విజయనగరం : మరో రెండు నెలల్లో ఎన్నికలు జరుగనున్న సమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికలు తాయిలాలు ప్రకటించడం మరోసారి రాష్ట్ర ప్రజలను మోసం చేయడమేనని జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాజకీయవ్యవహారాల సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు(చినశ్రీను) ద్వజమెత్తారు.శుక్రవారం గరివిడి వైయస్సార్ కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో సమావేశంలో ఆయన మాట్లాడారు.2014 ఎన్నికలముందుకూడా రైతులు, డ్వాక్రామహిళలు, నిరుద్యోగ యువత తదితరులకు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చారని, ముఖ్యమంత్రి అయ్యాక నేటికి వాటిని పూర్తిస్థాయిలో అమలు చేయలేదని 2019 ఎన్నికలలో కూడా తిరిగి ఐదేళ్ల అధికారం కోసం తాయిలాలు ప్రకటించి ప్రజలను మోసం చేస్తున్నారని శ్రీనివాసరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబునాయుడు అధికారమే పరమావధిగా రాష్ట్ర ప్రజలను మోసగిస్తున్న విధానాన్ని మేధావుల ఖండించాలని ఆయన విజ్ఞప్తి చేసారు.ముఖ్యమంత్రి ప్రజలను మోసం చేస్తున్న విధానాన్ని ఎండగడుతూ వాస్థవ పరిస్తితులను ప్రజలకు తేటతెల్లం చేస్తున్న సాక్షి దినపత్రికలను అధికారపార్టీనాయకుల దగ్ధం చేయడం ప్రజాస్వామ్మవాదులు గమనించాలని ఈ సంఘటనను తాము ప్రెస్‌కౌన్సిల్‌ఆఫ్‌ఇండియా దృష్టికి తీసుకువెల్తామని శ్రీనివాసరావు పేర్కొన్నారు. కొన్నిరోజులుగా మహిళలకు పసుపు కుంకుముల పేరిట ముఖ్యమంత్రి పదివేల రూపాయలు ప్రకటించి ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేసారని, చెక్కులుకూడా ఇచ్చారని , ఈ పదివేల రూపాయలు మహిళలకు ఉచితంగా ఇస్తున్నారా లేక ఋణంగా ఇస్తున్నారా అన్నది ప్రభుత్వ ఉత్తర్వులలో పేర్కొనలేదని శ్రీనివాసరావు ప్రశ్నించారు. అలాగే డ్వాక్రాసంఘాలకు ఇరవైవేల రూపాయలు ఇస్తామన్నారు. 2014 ఎన్నికల ముందు తాను అధికారంలోకి వస్తే మహిళల డ్వాక్రా ఋణాలు పూర్తిగా తానే చెల్లించి ఋణమాఫీ చేస్తామని ప్రకటించిన చంద్రబాబునాయుడు అధికారం లోకి వచ్చిన తరువాత మహిళలకు మొండి చేయి చూపారని శ్రీనివాసరావు మండి పడ్డారు. తాను 40ఏండ్ల రాజకీయ అనుభవం కలిగిన నేతగా చెప్పుకునే చంద్రబాబునాయుడు ఐదేళ్ళ అధికారం కోసం అడ్డదారులు త్రొక్కడం సముచితమేనా అని ఆయన ప్రశ్నించారు.మరికొద్ది రోజులలో రాష్ట్రానికి ఎన్నికల కోడ్ వస్తున్నందున చంద్రబాబు నాయుడు కులాల పేరిట ఇచ్చిన హామీలు, ప్రజలకు ప్రకటించిన వరాలు అమలు సాధ్యమేనా అని శ్రీనివాసరావు ప్రశ్నించారు. కేవలం దేశంలో ఎవరు ప్రజలను మోసగించని విధంగా చంద్ర బాబు నాయుడు వ్యవహరించడాన్ని ప్రజలు, ప్రజాస్వామ్య వాదులు తెలుసుకోవాలని శ్రీనివాసరావు కోరారు. విజయనగరం పార్లమెంట్ నియోజకవర్గం వైకాపా అధ్య క్షులు బెల్లాన చంద్రశేఖర్ మాట్లాడుతూ సాక్షి దినపత్రికలో విమర్శల వార్తలు ప్రచురించారని తెలుగు దేశం నాయకులు ఆ పత్రికలను దహనం చేయడం ఖండిస్తూన్నా మన్నారు. ఒక వేళ విమర్శలతో కూడిన వార్తలు వస్తే ఆపత్రికల యాజమాన్యాలకు గాని, లేదా పత్రికల సంపాదకులను గాని వివరణ కోరవచ్చునని అలా కాకుండా అధికార పార్టీ నాయకులు పత్రికలను దహనం చేయడం నేరమన్నారు.ఈ సమావేశంలో డిసిఎం.ఎస్. అధ్యక్షులు ఎస్.వి.రమణరాజు, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వి.సూర్య నారాయణరాజు, మాజీ ఎం.పి. పి.లు తాడ్డి వేణుగోపాలరావు,తాడ్డి కృష్ణారావు, కొనిస కృష్ణంనాయుడు, శీర అప్పలనాయుడు, అట్టాడ రామకృష్ణ పార్టీనాయకులు పొన్నాడ వెంకటరమణ, మీసాల విశ్వేశ్వరరావు, ఇప్పిలి అనంతం, వలిరెడ్డి శ్రీనివాసులు నాయుడు, పొట్నూరు సన్యాశినాయుడు, బెల్లాన బంగారునాయుడు తదితరులు పాల్గొన్నారు.

### అనకాపల్లిలో ప్రశాంతంగా

# తెలుగుదేశంపార్టీ నిరసన ప్రదర్శన

అనకాపల్లి : పట్టణంలో తెలుగుదేశంపార్టీ నిరసన ప్రదర్శన ప్రశాంతంగా జరిగింది. పట్టణ పార్టీ అధ్యక్షులు కాండ్రేగుల నారాయణరావు జిల్లా ప్రదాన కార్యదర్శి బుద్ధ నాగజగదీష్ ఆద్వర్యంలో విభజన హామీల అమలుపై కేంద్ర ప్రభుత్వం వ్యవహరించిన తీరుకు నిరసనగా ఈ ఆందోళన జరిగింది. ఎన్టీఆర్ సర్కిల్ వద్ద, దర్నా చేసారు. అనంతరం నెహ్రూచౌక్ వరకు నిరసన ప్రదర్శన నిర్వహించారు.



కేంద్ర ప్రభుత్వం తీరుపై ద్వజమెత్తారు. డాక్టర్ కాండ్రేగుల సత్యవతి, మళ్ల సురేంద్ర, బొలిశెట్టి శ్రీనివాసరావు, కొణతాల వెంకటరావు, కాండ్రేగుల విష్ణుమూర్తి, అవంతి మహేష్ తదితరులు ప్రసంగించి, నరేంద్ర మోడీ ప్రభుత్వం రాష్ట్రానికి చేసిన అన్యాయంపై తీవ్ర స్థాయిలో ద్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ కార్యకర్తలు, నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# శతవసంతాల సంగీత కళాశాల

## పుస్తకావిష్కరణ



విజయనగరం: మహారాజా ప్రభుత్వ సంగీత నృత్యకళాశాలకు 100 ఏళ్ల ఉత్సవాల సందర్భంగా విజయనగరం జిల్లా కేంద్రానికి చెందిన ప్రముఖ రచయిత సముద్రాల గురుప్రసాద్ రాసిన " శతవసంతాల సంగీత కళాశాల " పుస్తకాన్ని జిల్లా కలక్టర్ డాక్టర్ ఎం.హరిజవహర్‌లాల్ శుక్రవారం ఉద యం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలక్టర్ మాట్లాడుతూ సంగీత కళాశాల విజయనగర కీర్తికి ప్రతీక అని అన్నారు. 1919 నుండి ప్రస్తుతం వరకు కళాశాలలో పనిచేసిన ప్రిన్సిపాల్స్ మొదలుకొని నేటి వరకు చదువుకున్న విద్యార్థినీ విద్యార్థ ప్రముఖుల జీవితవిశేషాలపై రూపొందించ బడిన పుస్తకం విలువైన సమాచారంతో కూడుకొని ఉందని భారతీయ జనతాపార్టీ శ్రీకాకుళం పార్లమెంటరీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ బవిరెడ్డి శివప్రసాదరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతాపార్టీ రాష్ట్ర కార్యవర్గసభ్యుల పాణంగిపల్లి అశోక్, రచయిత గురుప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## కవి సమయం

### నీ మైకంలో పడితే..

బండి నడిపిన గుర్తుకు రాదు
అన్నం దగ్గర కూర్చున్నా తినాలి అనిపించదు
గంటలు గంటలు మాట్లాడినా
ఒక నిముషమైనా అనిపించదు
మితిమీరి మాట్లాడిన బిల్ మోత తప్పదు
సెల్ బాబోయ్ సెల్..
మనిషిని నడిపించడమే దాని థిల్..
ఎస్ఎంఎస్‌లు చూస్తే చాలు
గుండె గుభేలుమంటుంది
మనసు మనసులో ఉండనంటుంది
ఏమి మాయ చేశావో..
మనిషి నీ మాయలో పడ్డాడు
నీవు లేనిదే నేను లేను అంటాడు
సెల్ బాబోయ్ సెల్..
మనిషిని నడిపించడమే దాని థిల్..

**దామోదర్**
**9550996470**

# పంచాంగం

మాసం : పుష్య; తిథి :త్రయోదశి రా.9.42; పూర్వాషాఢ రా.12.30; ఉ.వ. 8.59ల 10.42.

**శనివారం 02 -02 -2019**

**మేషం** : చిట్స్, ఫైనాన్సు వ్యాపారులకు ఖాతాదారులతో సమస్యలు తప్పవు. ఏ విషయంలోను ఒంటెద్దు పోగడ మంచిది కాదు. మీ శ్రీమతి మొండివైఖరి మీకు చికాకు కలిగిస్తుంది. స్టేషనరీ, ప్రింటింగ్ రంగాల వారికి ఆశాజనకం. బేకరి, పండ్ల, స్వీట్ వ్యాపారాలు జోరుగా సాగుతాయి. గృహోపకరణాలు, వాహనం అమర్చుకుంటారు.

**వృషభం** : ఒక కార్యం నిమిత్తం ఆకస్మికంగా ప్రయాణం చేస్తారు. చీటికి, మాటికి ఎదుటివారిపై అసహనం ప్రదర్శిస్తారు. హోటల్, క్యాటిరింగ్ పనివారలకు సదవకాశాలు లభిస్తాయి. ఒక వేడుకను ఘనంగా నిర్వహించటానికి యత్నాలు మొదలెడతారు. కొంత మంది మీ పలుకుబడి ద్వారా లబ్ధి పొందుతారు.

**మిథునం** : ఓర్పు, నేర్పుతో అనుకున్నది సాధిస్తారు. నూతన ప్రదేశాలు సందర్శనలు అనూకిలిస్తాయి. వృత్తుల వారు వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవటం మంచిది. కోర్టు వ్యవహారాలు, భూ వివాదాలు పరిష్కార దిశగా సాగుతాయి. ఉద్యోగస్తులకు రావలసిన క్లయింలు, అలవెన్సులు ఆలస్యంగా అందుతాయి.

**కర్కాటకం:** బంధువుల రాకతో గృహంలో సందడి నెలకొంటుంది. ప్రేమ వ్యవహారాల్లో ఇబ్బందులను ఎదుర్కొంటారు. గతంలో పోల్చుకుంటే ప్రస్తుత ఆర్థికస్థితి కొంత మెరుగనిపిస్తుంది. వైద్య రంగాల వారికి గుర్తింపు, కీర్తి ప్రతిష్టలు లభిస్తాయి. ఆడిట్, అకౌంట్స్ రంగాల వారికి పని ఒత్తిడి, చికాకులు తప్పవు.

**సింహం:** స్త్రీలకు అలంకారాలు, విలాస వస్తువుల మీద మక్కువ పెరుగుతుంది. సంఘంలో మీ కీర్తి ప్రతిష్టలు పెరుగుతాయి. దీర్ఘకాలిక సమస్యల శాశ్వత పరిష్కారానికి బాగా శ్రమిస్తారు. అకాల భోజనం, శారీరక శ్రమ వంటి ఇబ్బందులెదుర్కొంటారు. ఇసుక, క్వారీ కాంట్రాక్టర్లకు ప్రభుత్వాధికారుల నుంచి వేధింపుల తప్పవు.

**కన్య:** రాజకీయ నాయకులు సభ, సమావేశాల్లో పాల్గొంటారు. మనోధైర్యంతో యత్నాలు సాగించాల్సి ఉంటుంది. ఏజెంట్లు, బ్రోకర్లు, వృత్తుల వారికి సదవకాశాలు లభిస్తాయి. బంధుమిత్రుల నుంచి ఒత్తిడి, మొహమ్మాటాలు ఎదుర్కొంటారు. ప్రముఖ ఆలయాల్లో దైవదర్శనాలు అతికష్టం మీద అనుకూలిస్తాయి.

**తుల:** ఒక స్థిరాస్తి విక్రయించాలనే ఆలోచన స్ఫురిస్తుంది. ధనవ్యయం అధికంగా ఉంటుంది. మార్కెట్ రంగాల వారు టార్కెట్లను సునాయాసంగా పూర్తి చేస్తారు. క్యాటరింగ్ పనివారలకు సదవకాశాలు లభిస్తాయి. మీ భావాలు, ఆలోచనలకు మంచి స్ఫూర్తి లభిస్తుంది. కోర్టు వ్యవహారాలలో ప్లీడర్లకు చికాకులు అధికమవుతాయి.

**వృశ్చికం:** ఉపాధ్యాయులకు, విద్యార్థులకు ఒత్తిడి అధికం. ఆర్థిక లావాదేవీలు, కుటుంబ విషయాల పట్ల శ్రద్ధ వహిస్తారు. ప్రింటింగ్ రంగాల వారికి మందకొడిగా ఉంటుంది. మీ జీవిత భాగస్వామి సలహా మీకెంతగానో నచ్చుతుంది. పత్రిక, వార్తా సంస్థలలోని వారి ఏమరుపాటుతనం వల్ల స్వల్ప ఇబ్బందులు తప్పవు.

**ధనుస్సు:** ఎంత శ్రమించినా ఆదాయం అంతంత మాత్రంగానే ఉంటుంది. స్త్రీలకు షాపింగ్‌లోను, పనివారల విషయంలో తగు జాగ్రత్తలు అవసరం. నిరుద్యోగులు వచ్చిన తాత్కాలిక అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవటం

# లలితా సహస్రనామం

## సంకీర్తన

లలితా సహస్రనామ స్తోత్రం వ్యాస ప్రోక్తం కాదు. అది సాక్షాత్తు లలితాదేవి యొక్క అనుగ్రహం చేత ఆమె యొక్క ఆజ్ఞ చేత వశిన్యాది దేవతలు పలికితే ఈ స్తోత్రం ప్రచారం లోకి వచ్చింది. ఈ నామాలని ఎవరు అనుసంధానం చేస్తారో ఎవరు ప్రతిరోజు ఈ లలిత సహస్ర స్తోత్రాన్ని చదువుతూ ఉంటారో వారి యందు నాకు ప్రీతీ కలిగి వారికి సంబంధించిన సమస్త యోగక్షేమాలను తానే స్వయంగా విచారణ చేస్తాను అని అమ్మవారు ఆనాడు ప్రతిన పూనింది. కాబట్టి కలియుగంలో మనకి లలిత సహస్రనామం వంటి సహస్రనామ స్తోత్రం లభించడం కేవలం భగవంతుని యొక్క నిర్హేతుక కృపాకటాక్ష వీక్షణం తప్ప అన్యము కాదు. ఇది తల్లి యొక్క పూర్ణాను గ్రహముగా మనకు అందినటువంటి స్తోత్రం. నామము అంటే పేరు. లలితా సహస్రనామ స్తోత్రము అని ఒక మాట అంటున్నాం.....కానీ బాహ్యంలో అది రహస్య నామా స్తోత్రం అనే విషయాన్ని కాసేపు పక్కన పెట్టండి. లలితా సహస్రనామ స్తోత్రం అని అవసరం అవతుందా!!! ఆవిడ పేరు లలిత అయతే ఆవిడని సహస్రము అంటే అనంతము అని పేరు. అనంతము అంటే లెక్కపెట్టలేనన్ని. సహస్ర శీర్ష వాదనా సహస్రాక్షీ సహస్రపాత్ అంటే ఖచ్చితంగా లెక్కపెట్టడానికి 1000 తలకాయలు ఉన్నది అని కాదు దాని అర్థం. అనంతమైన తలలు కలిగినది అని. అనంతమైన నామములు ఎందుకు ఉండాలి?? ఒక రూపం ఏర్పడితే ఆ రూపాన్ని గుర్తుపట్టి పిలవడానికి ఒక నామం అవసరం.

**మనసుతో పలకాలి:** భగవంతుడు/భగవతి ఒక సాకారమును దాల్చింది. అది దేవతల అదృష్టం, దేవతల వలన మనం పొందిన అదృ ష్టం. ఒకవేళ అమ్మవారి దగ్గరకు వెళ్లి పేరు పెట్టి అదే పనిగా లలితా.....లలితా.....లలితా..... అన్నామనుకోండి మనకి ఆవిడ గురించి ఏమైనా తెలుస్తుందా!!! తెలియదు. అలా ఒక 1000 సార్లు లలితా.....లలితా.....లలితా..... అంటే ఏమైనా ఉపయోగం ఉంటుందా!!! లేకపోతే అమ్మవారికి కొన్ని పేర్లు చెప్తే ఏమైనా తెలుస్తుందా... అంటే ఇది లౌకికంగా పేర్లు పెట్టి పిలవడం కాదు స్తోత్రము. నామములు గౌనములు. లలితా సహస్రనామ స్తోత్రం చదవడం అంటే లలితా సహస్రనామ స్తోత్రం కొన్నాళ్ళకి నోటికి వచ్చేసి అప్పచెప్పేయడము కాదు. లలితా సహస్రనామ స్తోత్రం చదివేటప్పుడు ఒక్కొక్క నామం చెప్తున్నప్పుడు ఒక్కొక్క గుణం ప్రకాశించినటువంటి కారణం చేత మననస్సును హత్తుకుని నిలబడి పోవాలి.ఎదో ఒక నామం దగ్గర ఒంటి మీద వెంట్రుకలు నిక్కపోడుచుకుని కన్నుల నీరు వచ్చుఇమ్మా!! ఇంత దయ కలిగిన దానివా తల్లీ.....ఇన్ని గుణములా..... ఈ గుణములన్ని మమల్ని అనుగ్రహించడం కోసమని ప్రకాశించినటువంటి గుణములా....లేకపోతే అసలు గుణముల యొక్క అవసరం అసలు నీకేంటి....నీవు గుణాతీతమైనటువంటి వ్యక్తివి....నీవు అటువంటి తల్లివి. గుణములను ప్రకాశించేటట్టుగా అవసరం ఇచ్చారు. పిల్లాడికి అజ్ఞానం లేకపోతే, మన్నిచేటటువంటి గుణం అమ్మదెలా ప్రకాశిస్తుంది. పిల్లాడికి అజ్ఞానం ఉంది కాబట్టే అమ్మ దగ్గర దయా అనే గుణం ప్రకాశించింది. పిల్లవాడి దగ్గర అవిద్య ఉందికాబట్టి అమ్మవారు వాడ్ని జ్ఞానమంతుడ్ని చేయగలిగి నటువంటి ఔదార్యము, అటువంటి శక్తి ప్రసాదించింది.



రోజుకి రూ. 25/- మాత్రమే Size 1x3 Minimum 7 days
విజయభాను క్లాసిఫైడ్స్
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 2564353, 2569004

# స్పర్శపై అవగాహన ఉండాలి

చీడికాడ : ప్రతీ ఒక్కరికి స్పర్శపై అవగాహన కల్పించాల్సిన బాధ్యత వైద్య సిబ్బందిదేనని చీడికాడ వైద్యాధికారి అరుణ్‌కుమార్ జా అన్నారు. చీడికాడ ప్రాథమిక పాఠశాలలో స్పర్శ కార్యక్రమంలో భాగంగా కుష్టు అవగాహన కార్య క్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలలు, పంచాయితీ కేంద్రాలు, వసతి గృహాల్లో వైద్య సిబ్బంది వెళ్లి అవగాహన సదస్సు నిర్వహి స్తారన్నారు. స్పర్శ లేని మచ్చలు వుంటే వాటిని గుర్తించే విధానం, తీసుకోవలసిన జాగ్రత్తలపై సిబ్బంది వివరిస్తారన్నారు. రాష్ట్రంలో కుష్ఠువ్యాధి లేకుండా చేయాలన్న ప్రభుత్వ లక్ష్యంతో ఈ అవగాహన కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు.

# వినియోగదారులకు అందుబాటులో హీరో కంపెనీ
## ఎంపీపీ వినోద్‌రాజు

ఎస్.రాయవరం : హీరో కంపెనీ వినియోగదారులకు మంచి సేవలు అందిస్తుందని ఎంపీపీ వై.వినోద్‌రాజు అన్నారు. అడ్డురోడ్డు ధన్యత ఆటోమొబైల్స్ ఆధ్వర్యంలో ఇంటింటా ఆనందలహరి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ద్విచక్ర వాహనాలు వినియోగం పెరిగిందని అడ్డురోడ్డులో ధన్యత ఆటో మొబైల్స్ కొద్ది సంవత్సరాలుగా అందిస్తున్న సేవలపై అభినం దనలు తెలియజేశారు. ఇటీవల మార్కెట్‌లో విడుదల చేసిన హీరో డెస్టిని 125, హీరో ఎక్స్‌ట్రీమ్ 200 ఆర్ ద్విచక్రవాహనాలను ఆవిష్క రించారు. ఈ కార్యక్రమంలో నక్కపల్లి సబ్ రిజిస్ట్రార్ తులసీదాసు, హీరో కంపెనీ టిఎస్ఎం గణేష్, ధన్యత ఆటోమొబైల్స్ యజమాని కోటేశ్వరరావు, గోపినాథ్, మధువర్మ తదితరులు పాల్గొన్నారు.

# ప్రాంతీయ సంయుక్త సంచాలకుల కార్యాలయం ప్రారంభం



మధురవాడ : మహా విశాఖ 5 వ వార్డ్ మధురవాడలో విద్యాసేక తాత్కాలిక ప్రాంతీయ సంయుక్త సంచాలకుల కార్యాలయం జోన్-1 ని శుక్రవారం విద్యాసేక మంత్రి గంటా శ్రీనివివసరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యాలయం ఏర్పాటు చేసుకోవడం వలన ఉత్తరాంధ్ర ప్రాంతంలోని మూడు జిల్లాలవారికి ఎంతో మేలు జరుగుతుంది అభిప్రాయపడ్డారు , త్వరలో ఎండాడ లో ఎకరా స్థలంలో శాశ్వత కార్యాలయం ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నాము ఆర్ జె డి కార్యాలయంతో పటు స్పాట్ వాల్యుయేషన్ కేంద్రంని అక్కడే నిర్మిస్తామని హామీఇచ్చారు, ఈ కార్యాలయము ఏర్పాటు వలన ఉత్తరాంధ్ర విద్యాశేఖ ఉద్యోగులకు ఉపయోగపడేలా ఉంటుం దని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో విద్యకు పెద్ద పీటవేశామని కార్పొరేట్ విద్యకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దామన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాసేక కమీషనర్ అఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ శ్రీమతి కె.సంధ్య రాణి , డి ఈ ఓ లింగేశ్వర్ రెడ్డి, ఆర్ జ్ డి దేవేంద్ర రెడ్డి, భీమిలి నియోజక ఇంచార్జి చిక్కాల విజయబాబు, వంద్రసి అప్పలరాజు, మొళ్ళ లక్ష్మణ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలుంటే చెప్పండి
# సకాలంలో పనులు పూర్తి చేయండి
### - జిల్లా కలెక్టర్ మరియు ప్రత్యేక అధికారి కాటంనేని భాస్కర్



విశాఖపట్నం : సమస్యలుంటే చెప్పాలని, సకాలంలో పనులు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ మరియు జివియంసి ప్రత్యేక అధికారి కాటంనేని భాస్కర్ పేర్కొన్నారు. కాన్ఫరెన్స్ హాలులో అందరు హెచ్‌ఓడి లతో శుక్రవారం ఆయన సమావేశమైనారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జివియంసికి చెందిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు, ఆదాయ -వ్యయాలు, వివిధ కార్యక్రమాల గురించి కమిషనర్ హరినారాయణన్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కూలంకషంగా వివరించారు. మొదటి సమావేశమైనందున మరింత లోతుగా పరిశీలించడం లేదని తెలిపారు. విధి నిర్వహణలో అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని అధికారులు, సిబ్బంది అంకితభావంతో కృషి చేయాలని కోరారు.

ప్రజారోగ్యానికి ప్రాధాన్యత : ప్రజల ఆరోగ్యానికి ప్రాధాన్యత నివ్వనున్నట్లు వివరించారు. ఇంటా, బయట, ప్రైవేటు, ప్రభుత్వ స్థలాలలో ఎటువంటి నీరు నిల్వ లేకుండా చూసుకోవడం ద్వారా సీజనల్, వెక్టర్ బోర్న్ వ్యాధులు వ్యాపించకుండా చూడడం ద్వారా ప్రజారోగ్యంనకు భంగం లేకుండా ఉంటుందని అభిప్రాయం వ్యక్తం చేశారు.త్రాగునీటి సరఫరా, స్యూవరేజి ట్రీట్‌మెంట్, విద్య, తదితర అంశాలపై వివరాలు అడిగి తెలుసుకొన్నారు. త్రాగునీటి సరఫరాకు జూన్ వరకు ఢోకా లేదని కమిషనర్ తెలుపగా హర్షం వ్యక్తం చేశారు. నగరంలోని ఖాళీ స్థలాలను ఆట స్థలాలుగా, పార్కులుగా రూపుదిద్దడానికి ప్రాధాన్యత నివ్వాలని పేర్కొన్నారు. అదేవిధంగా మొక్కల పెంపకానికి ప్రాధాన్యతనివ్వాలని వేగంగా పెరిగే, తక్కువ నిర్వహణ ఖర్చు గల మొక్కలను ఐటిడిఏ, జివియంసి ఉద్యాన అధికారులు సమన్వయంతో నర్సరీల ఏర్పాటు, పెంపకం చేపట్టాలని కోరారు.

సమావేశంలో అదనపు కమిషనర్లు జివివియస్ మూర్తి, టి.సకలారెడ్డి, వి.విజయమనోహర్, చీఫ్ ఇంజనీర్ ఎన్.దుర్గా ప్రసాద్, సిసిపి విద్యుల్లత, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ వై.మంగపతిరావు, డిసిఆర్ సోమన్నారాయణ, అందరు యస్.ఇలు, ఇ.ఇలు, జోనల్ కమిషనర్లు, ఏ.యం.ఓ.హెచ్ లు తదితరులు పాల్గొన్నారు. అనంతరం కమాండ్ కంట్రోల్ సెంటర్ ను సంద ర్శించారు.

# నిన్ను నమ్మం బాబు మరియు రావాలి జగన్ - కావాలి జగన్‌లి



విశాఖపట్నం : 32వ వార్డు 80 పీట్ రోడ్డు,రమచంద్రనగర్, లో వార్డు అధ్యక్షులు కె.వి.బాబా ఆధ్వర్యంలో 80,81,82,100 బూత్ లలో నిన్ను నమ్మంలి లిబాబులి మరియు లిరావాలి జగన్ కావాలి జగన్‌లి కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త లిశ్రీ కె.కె.రాజులి లిగారులి 32వ వార్డు అధ్యక్షులు కె.వి.బాబా, అయుబ్, నిజాం,భాష, వల్లి, సోపియ, అక్తరి,భలమని, శాజాన్, ఆశిఖ్,ఇస్మాయిల్, ప్రసాద్, పి.రాంబాబు, కిరణ్ రాజు,ఆళ్ళ.శివ గణేష్,రాయుడు శ్రీను,పి.మధు లత నాయుడు,ముత్యం.సుధ, పమోటి. బాబ్జీ, సేనాపతి. అప్పారావు, బొడ్డేటి.నాగు,సి హెచ్.ఈశ్వర రావు, ముత్యం. సూర్యారావు, కె.పి.రత్నాకర్, షేఖ్.బాబ్జీ, బి.అను రాధ, రామలక్ష్మి, ఎన్.రవికుమార్, జి.జ్యోతి, నంభాళ్ళ ఈశ్వర రావు, కె.సూర్య, కె.చిన్నా,బి.గోవింద్,పద్మ శేఖర్,బాబ్ జాన్, పి.పద్మ,అమ్మాజీ,కవిత రెడ్డి,చిరంజీవి, గోవింద రాజు, కె.రమ ణమ్మ తదితరులు పెద్దయెత్తున పాల్గొన్నారు.

# ప్రత్యేక హోదా కోసం టీడీపీ నాయకులు నల్లబ్యాడ్జీలు ధరించి శాంతియుతంగా నిరసనలు





సబ్బవరం : ప్రత్యేక హోదా కోసం మండల టీడీపీ నాయకులు నల్ల బ్యాడ్జీలు ధరించి శాంతియుతంగా కేంద్ర ప్రభుత్వానికి తమ నిరసనలు మండ కేంద్రంలో శుక్రవారం తెలియజేశారు. ప్రత్యేకంగా శిబిరం ఏర్పాటు చేశారు. ఆ శిబిరంలో మండల టీడీపీ నాయకులు మిడతాడ మహలక్ష్మి నాయుడు ఆధ్వర్యంలో గండి ముత్యాలునాయుడు, బండారు అప్పలనాయుడు, గండి దేముడు, కొటాన అప్పారావు, గవర అప్పారావు, బొండా సత్యారావు, శరగడం శంకరరావు, కొత్తూరు గెడ్డప్ప, రేషిపూడి రమణ, కొటాన రమణ, కె.శ్రీను, పల్ల తాతారావు, బోకం అర్జునుడు, బోకం శ్రీరామమూర్తి, కార్యకర్తలు అందరూ పాల్గొని కేంద్ర ప్రభుత్వానికి తమ గళాన్ని వినిపించారు. ప్రత్యేక హోదా మా జన్మహక్కు అని, ఎలాగైన సాధించి తీరుతామని బిగ్గరగా కేకలు వేస్తూ తమ హక్కును వినిపించారు. కేంద్రం నిరంకుశ విధానాన్ని విడిచిపెట్టి ఆంధ్ర రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వాలని వారు కోరారు. అనంతరం నాయకులు మండల కేంద్రం నుండి బండారు అప్పలనాయుడు నాయకత్వంలో నిరసనగా శాంతియుతంగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు వందలాదిమంది పాల్గొని ప్రత్యేక హోదా కావాలని హోరుగా హోరుగా నినాదాలు చేశారు.

# ప్రత్యేక హోదాకు మద్దతుగా పరవాడలో నిరసన



పరవాడ:మండల కేంద్రమైనపరవాడ సినిమాహల్ జంక్షన్ లోమండల తెలుగుదేశంపార్టినాయకులు నిరసన తెలియజేసారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగాపెందుర్తినియోజకవర్గ టిడిపి ఇనచార్జిబండారుఅప్పలనాయుడు హజరైన్నారు.అనంతరము అయన మాట్లడుతూ ఎన్నికలుముందు ఇచ్చిన హమీలు అమలుచేయడంలో కేంద్ర ప్రభుత్వము పూర్తిగావిఫలమైందని అన్నారు. జడ్పిటిసి సభ్యులు పైల జగన్నాదరావుమాట్లడుతూ ప్రత్యేకహోదాఅంధ్రులహక్కుఅని ప్రత్యేక హోదావిషయంలో కేంద్రప్రభుత్వము నమ్మక ్ద్రోహముచేసిందనిఅన్నారు.ఎంపిపి మాసవరపుఅప్పలనాయుడు మాట్లడుతూ విశాఖకేంద్రం గారైల్వేజోన్ ఎర్పాటుచేస్తానుఅని ప్రగల్భాలుపలికినా కేంద్ర ప్రభుత్వము తీరాఅధికారములోకి రాగానే అటువైపుచూడక పోవడము చాలాదురదృష్టకరమని ఈసందర్భంగా అయన అన్నారు. ఈ కార్యక్రమంలో గొర్లివాని పాలెం ఎంపిటిసి సభ్యులు గొర్లి శ్రీనువాసురావు,వెన్నెలపాలెంఎంపిటిసి సభ్యులు పైలరథాలసన్యాశిరావు, గోర్లివాని పాలెంతాజామాజీసర్పంచ్ గొర్లి కనకారావు,అటవీశాఖడైరక్టర్ మాదం శెట్టినీలబాబు, మండలపార్టిప్రెసిడెంట్ బొండాసన్నిదేముడు,తెలుగుయువత అద్యక్షులు గోర్లిగోపి,ఇ.బోనంగిమాజీ ఉపసర్పంచ్ బుగిడి గోవింద, టిడిపిప్రదాన కార్యదర్శి పైలరామచంద్రరావు, రెడ్డిశ్రీనువాసు రావు,ఇందలకొండలరావు,లోకిరెడ్డిసన్యాశినాయుడు(అభి),చుక్కస న్యాశిరావు, తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 9,10 తేదీలలో హిందీ పరీక్షలు

భీమునిపట్నం : దక్షిణ భారత హింధీ ప్రచార సభ చెన్నయి వారు నిర్వహించే హిందీ పరీక్షలు ఈనెల తొమ్మిది మరియు పది తేదీ లలో స్థానిక పండిట్ నెహ్రు ఉన్నత పాటసాల మరియు కే జీ భీ వి విద్యాలయం లో జరుగుతాయని ఆదర్స్ హిందీ ప్రేమీ మండలి అద్యక్షులు కె ఎస్ ఆర్ కృష్ణారావు తెలిపారు.హాల్ టికెట్స్ కోసం రేపు అనగా ఆదివారం ఉదయం పండిట్ నెహ్రు ఉన్నత పాటసాలలో అందజేస్తారని విద్యార్ధులు హాజరుకావాలని కోరారు.

# పాఠశాలలో స్టేజ్ నిర్మాణానికి శంకుస్థాపన

ఎస్.రాయవరం : మండలంలో దార్లపూడి గ్రామంలో మండల పరిషత్ మైయిన్ పాఠశాలలో స్టేజ్ నిర్మాణంనకు మండల విద్యా శాఖాధికారి ఎఎస్.ఎన్.ఎ.మూర్తి శంకు స్థాపన చేశ్శారు. స్థానిక ప్రధానోపాధ్యాయుడు చొరవతో నిర్మాణం చేయడం ప్రారంభిం చడంతో ఎంఈవో మూర్తి అభినందించారు. విద్యార్థు లకు, పాఠశాల సంబంధించిన సమావేశాలకు ఎంతో ఉపయోగం అన్నారు.

# కోడిపందాలపై దాడి
## 5గురి అరెస్టు

చీడికాడ : మండలంలో పోలీసులు ఆదేశాలు భేఖాతర్ చేసి కోడిపందాలు నిర్వహిస్తుండడంతో స్థానిక పోలీసులు దాడి చేసి నిర్వాహకులను అరెస్టు చేశారు. మండలంలోని బయలుపూడిలో తీర్థం సందర్భంగా కోడిపందాలు నిర్వహిస్తున్నట్లు అందిన సమాచారం మేరకు స్థానిక ఎస్ఐ సురేష్‌కుమార్ సిబ్బందితో కలిసి దాడి చేశారు. ఈ దాడిలో 6 పుంజులు, రూ.50లు నగదు స్వాధీనం చేసుకుని ఆరుగురు నిర్వాహకులపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తీర్థాలు సంద ర్భంగా ఎక్కడైనా పందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకోక తప్పదని హెచ్చరించారు.

# బడ్జెట్ బేషుగ్గా వుంది : బిజెపి రాష్ట్ర నేత కన్నా లక్ష్మీనారాయణ



విజయనగరం: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అయిదవ బడ్జెట్ బడుగు, బలహీన వర్గాలకు ఆర్థికంగా ఎంతో ఉపయోగకరంగా ఉందని రైతులకు రెట్టింపు ఆదాయం వచ్చేవిధంగా ఉందని భారతీయ జనతాపార్టీ రాష్ట్ర అధ్యక్షులు కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. శు క్రవారం స్థానిక ఒక ప్రేటు హొటల్‌లో జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రం 126 సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టగా రాష్ట్ర ప్రభుత్వ తన పేరును పెట్టుకుని జన్మభూమి కమిటీలతో దోపిడీ చేస్తోందని విమర్ధిఖీశంచారు. వ

ఖ్యమంత్రి చంద్రబాబు ఒక మానసిక రోగి అని దానికి ఉదహరణే నేడు జరిగిన అసంబ్లీ సమావేశంలో ఒక ఎమ్మెల్యేకు ఇవ్వవలసిన గౌరవం ఇవ్వకుండా , నిస్సగ్గుగా నిర్లజ్జగా మాట్లాడారని దుయ్యబెట్టారు. ఈ విషయమై ముఖ్యమంత్రిని "భర్తరఫ్' చేయాలని గవర్నర్‌ను కోరుతున్నామని తెలిపారు. కేంద్రప్రభుత్వ పథకాల ప్రాజెక్టక్టుల దగ్గర ముఖ్యమంత్రి చిత్రాలు పెట్టి ప్రచారం చేసుకుంటారని దుయ్యబెట్టారు. కాగా ఈనెల 4వ తేదీ పార్టీ జాతీయ అధ్యక్షులు అమిత్‌షా జనచైతన్య యాత్ర, సత్యమే జయతే పేరుతో టెక్కలిలో ప్రారంభమౌతుందని తదుపరి విశాఖ, రాజమండ్రి, గుంటూరు అనంతరం ప్రధాన మంత్రి పర్యటన ఉంటుందని తెలియజేశారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు నాగభూషణం, జిల్లా అధ్యక్షులు పెద్దింటి జగన్మోహనరావు, ఉత్తరాంధ్ర జిల్లాల కార్యవర్గసభ్యులు బవిరెడ్డి శివప్రపాదరెడ్డి , రాష్ట్ర కోశాధికారి పాకలపాటి సన్యాసిరాజు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వాలి

భీమునిపట్నం : తగరపువలస రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వాలని స్థానిక జంక్షన్ లో అంబెడ్కర్ విగ్రహం వద్ద వామపక్షాలు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ అల్లు బాబూరావు మాట్లాడుతూ కేంద్రంలో మోడీ, రాష్ట్రంలో చంద్రబాబు ఇద్దరూ కలిసి ప్రజలను మోసం చేస్తున్నారని అన్నారు. సిపిఎం డివిజన్ కార్యదర్శి ఆర్. ఎస్.ఎన్ మూర్తి మాట్లాడుతూ ఇప్పటికైనా ఇచ్చిన హామీలు నెరవేర్చాలని అన్నారు. అనంతరం స్థానిక పెట్రోల్ బంక్ వద్ద ఒకరోజు నిరాహారదీక్ష చేసారు.ఈ బంద్ కు ఆంధ్రచైతన్య పార్టీ అధ్యక్షులు ఆర్.రామా నాయుడు రాష్ట్ర బంద్ కు మద్దతు తెలిపారు. ఎసిపి అధ్యక్షులు కె.రామా నాయుడు మాట్లాడుతూ మూడు పార్టీ లు పదవులకు కొట్టు మిట్టాడుతున్నారని ఆ విధంగా చేయ కుండా కేంద్రం పై ఒత్తిడి తేవాలని అన్నారు. సిపిఐ, సిపిఎం, ఎసిపి నాయకులు పాల్గొన్నారు.

HOUSE FOR SALE
విశాఖపట్నం అల్లిపురంలో
గ్రౌండ్‌ఫ్లోర్ 13 లక్షలు,
1వ ఫ్లోర్ 12 లక్షలు
2వ ఫ్లోర్ 11 లక్షలు
మొత్తం కలిపి కూడా అమ్మబడును.
బ్యాంకులోను సదుపాయం కలదు.
సెల్ నెం : 9849655666

**21 మరియు 22వ వార్డు లో సుమారుగా 200 మంది మహిళా కార్యకర్తలు వైస్సార్ పార్టీలో వార్డ్ ప్రెసిడెంట్ మాణిక్యాలరావు, భీమా, వడ్డాది వర్రపసద్ ఆధ్వర్యంలో సౌత్ పార్టి ఆఫీస్ లో సమన్వయ కర్త రమణమూర్తి అధ్యక్షతన పార్టీ లో జాయిన్ అయ్యారు. ఈ కార్యక్రమంలో ఇతర పార్టీ నాయకులు కూడా పాల్గొన్నారు.**



**IN THE HONOURABLE COURT OF THE IV ADDITIONAL JUNIOR CIVIL JUDGE, VISAKHAPATNAM.**
**O.S.690/2018**
**Between :**
**State Bank of India, RACPC-II, Situated at N.A.D.Kotha Road, Visakhapatnam, represented by its Manager ...Plaintiff**
**And:**
**1.D.Jyothi**
**2.D.Krishna ...Defendants**
**Notice to Defendants**
**To)**
**1) Kumari Dwarapureddy Jyothi, D/o.Sri.Dwarapureddy Krishna, D.No.9-3-109/2, Govt.High School Back, Pentayyanagar, Gajuwaka, Visakhapatnam-530026.**
**2) Sri. Dwarapureddy Krishna D.No.9-3-109/2, Govt.High School Back, Pentayyanagar, Gajuwaka, Visakhapatnam-530026.**
Take notice that the above named plaintiff Bank filed the suit against both of you for recovery of **Rs.1,84,862/- (Rupees One Lakh Eighty Four Thousand Eight Hundred and Sixty Two Only)** with interest and costs. The same is posted for your appearance before the captioned court on **28-02-2019 at 10.30 A.M.**, either in person or through an advocate. Failing which you will be set exparte and the matter will be decided in your absence on merits.
**A.PRASADA RAO**
Visakhapatnam, **Advocate**
Date: 31-01-2019 **Visakhapatnam.**

**IN THE HONOURABLE COURT OF THE IV ADDITIONAL JUNIOR CIVIL JUDGE, VISAKHAPATNAM.**
**O.S.689/2018**
**Between :**
**State Bank of India, RACPC-II, Situated at N.A.D.Kotha Road, Visakhapatnam, represented by its Manager ...Plaintiff**
**And:**
**1.R.Ramtej**
**2.R.Srinivas Vara Prasad ...Defendants**
**Notice to Defendants**
**To)**
**1) Sri.Rayudu Ram Tej, S/o.Sri.Rayudu Srinivas Vara Prasad, Ex-Serviceman Colony, Malkapuram, Visakhapatnam-530011.**
**2) Sri.Rayudu Srinivas Vara Prasad, Ex-Serviceman Colony, Malkapuram, Visakhapatnam-530011.**
Take notice that the above named plaintiff Bank filed the suit against both of you for recovery of **Rs.2,97,756/- (Rupees Two Lakh Ninety Seven Thousand Seven Hundred and Fifty Six Only)** with interest and costs. The same is posted for your appearance before the captioned court on **28-02-2019 at 10.30 A.M.**, either in person or through an advocate. Failing which you will be set exparte and the matter will be decided in your absence on merits.
**A.PRASADA RAO**
Visakhapatnam, **Advocate**
Date: 31-01-2019 **Visakhapatnam.**

# కాంగ్రెస్‌తోనే ప్రత్యేక హోదా సాధ్యం



అరకు : రాష్ట్రానికి ప్రత్యేక హోదా రావాలంటే కేంద్ర, రాష్ట్రల్లో కాంగ్రెస్ ప్రభుత్వం గద్దె ఎక్కుతునె రాష్ట్రానికి ప్రత్యేక హోదా వస్తుంది అనీ అరకులోయ నియోజకవర్గ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పాచిపెంట. శాంతకుమారి అరకు లోయ పట్టణంలో జరిగిన నిరసన కార్యక్రమం లో తెలిపారు. ఆమె ఈ సంధర్భంగా మాట్లాడు తూ గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు రాష్ట్ర ప్రజలకు అన్ని రకాల సౌకర్యము కల్పించారు నేడు బి.జె.పి మోడీ ప్రభుత్వం రాష్టనికి పేద రాష్ట్రంగా చేసి తీరని లోటు చేసిం ది అనీ అన్నారు. ఈ ర్యాలీ నిరసన కార్యక్రమంలో అరకులోయ ఇంచార్జి గంపరాయి. సూరయ్య జిల్లా సీనియర్ అధ్యక్షు లు ముక్కి.త్రీనాద్ రావు మండల ప్రెసిడెంట్ మధు ఎస్.టి సెల్ ప్రెసిడెంట్ కొర్రా.ఆకుల చిన్నారావులు పాల్గొని మోడీ డౌన్ డౌన్ అనీ నినాదాలు పలికారు.

# ప్రత్యేక హెూదా ఆంధ్రుల హక్కు



విశాఖపట్నం: ప్రత్యేక హెూదా సాధన కోసం జరుగుతున్న ఎ.పి. బంద్ సందర్భంగా శుక్రవారం ఆంధ్ర విశ్వవిద్యాలయం మెయిన్ గేట్ దగ్గర నేషనల్ ఫోరం ఫర్ సోషల్ జస్టిస్ ఆధ్వర్యంలో కళ్ళకు నల్ల రిబ్బన్ కట్టుకుని నిరసన ప్రదర్శనలు నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ ఎస్సీఎస్టీ విభాగం జాతీయ ప్రధాన కార్యదర్శి అయిన శివకుమార్ మాట్లాడుతూ ఈ నెలలో 'చలోఢిల్లీ' కార్యక్రమం జరిపి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేస్తున్న ధర్మ పోరాట దీక్షను జయప్రదం చేసి ఢిల్లీలో తెలుగువాడి దమ్ము చూపించాలని ప్రత్యేక హెూదా సాధనకు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంల ఒబిసి యువజన విభాగం అధ్యక్షుడు రాజు గౌడ్, మహిళా విభాగం జాతీయ అధికార ప్రతినిధి నాగ మల్లీశ్వరి, ఎన్ఎస్యుఐ ఎ.పి. కన్వీనర్ అబ్రహం సుమంత్, రవి మని గౌడ్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# హెూదా సాధన బంద్ ప్రశాంతం



పెద్దాపురం: కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర విభజన సమయంలో ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ఇచ్చిన హామీలు సాధించడంలో భాగంగా శుక్రవారం ఉదయం "విభజన హామీలు సాధన కమిటీ" పిలుపు మేరకు తెలుగు దేశం పార్టీ బంద్‌లో పాల్గొన్నట్లు తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షు లు, రంది సత్యనారాయణ తెలిపారు. ఈ మేరకు దుయం 10 గంటలకు ఉపముఖ్యమంత్రి కార్యాలయం నుండి కార్యకర్తలు, పార్టీ జెండాలతో భారీ ఊరేగింపుతో పట్టణంలో పర్యటించారు. స్థానిక ప్రభుత్వ కార్యాలయాలు, వ్యాపార సంస్థలు, తదితర సంస్థలును కలిసి బంద్‌కు గల కారణాలనున, ఆవశ్యకతను ప్రజలకు కార్యకర్తలు వివరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు, చైర్మన్ రాజా సూరిబాబు రాజు రంధి సత్యనారాయణ, కమ్మెల సుబ్బారావు, కాకినాడ రామారావు అధిక సంఖ్యలో పార్టీ కార్యకర్తలు హాజరైనారు.

# కేంద్ర పథకాలతో బాబు తలపట్టుకుంటున్నారు

## - బీజేపీ అధికార ప్రతినిధి సుహాసిని ఆనంద్



విశాఖపట్నం, ఫిబ్రవరి 01, 2019 : భారత పార్లమెంటు లో కేంద్ర ఇంచార్జి ఆర్థిక మంత్రి పీయూష్ గోయల్ ప్రవేశ పెట్టిన మధ్యంతర కేంద్ర బడ్జెట్టు రానున్న ఎన్నికల బడ్జెట్ కాదని, దేశ ప్రజల భవిత బాగుపడే బడ్జెట్ అని ఆంధ్ర ప్రదేశ్ భారతీయ జనతా పార్టీ అధికార ప్రతినిధి సుహాసిని ఆనంద్ అభిప్రాయ పడ్డారు. శుక్రవారం ప్రవేశపెట్టిన బడ్జెట్ పై ఆమె స్పందిస్తూ ఈ బడ్జెట్ తో తో మొత్తం దేశ ప్రజల ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుందని, భారత దేశ చరిత్రలో ఇంతకూ ముందెన్నడూ లేని విధంగా సామాన్యులు, ఉద్యోగుల ఆదాయ వనరులు రూ. ఐదు లక్షల వరకూ ఎటువంటి ఆదాయం లేకుండా పూర్తి మినహాయింపు లభించింద న్నారు. ప్రతి సామాన్యుని ఇంటిలో వంట గ్యాస్ సదుపాయం, అతి సామాన్య యువతకు స్వయం ఉపాధి కోసం ముద్ర రుణాలు అందిం చడం, మహిళా సమృద్ధి యోజనా, తదితర అతి ముఖ్యమైన పథకాలను అందించిన ఘనత నరేంద్ర మోడిదేనన్నారు. అదే విధంగా ఆంధ్ర ప్రదేశ్ లోని రోడ్లను విస్తరించడం, జాతీయ రహదారులను పూర్తి స్థాయిలో సిద్ధం చేయడం తో పాటు, ఎన్నో ప్రాజక్టులు కోట్లాది రూపాయల నిధులను కేటాయించడం జరిగిందన్నారు. ఈ విధమైన అభివృద్ధిని ఆంధ్రాకి అందించిన మోడీపై రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అభినందించవలసి ఉండగా, రాష్ట్ర అసెంబ్లీయేలో విరుచుకు పడడం ఆయనకే చెల్లిందన్నారు. పైగా రాష్ట్ర శాసన సభలో బీజేపీ పక్ష నేత విష్ణు కుమార్ రాజు కేంద్రం అందించిన సహాయాన్ని వివరిస్తున్న సమయంలోనే పూనకం వచ్చినట్టు ఊగిపోతూ, వాస్తవాలను అంగీకరించ లేక కేకలేయడం సభామర్యాదకు భంగం కల్గించేదిగా ఉందన్నారు. పైగా గత నాలుగున్నర సంవత్సరాల కాలంలో అభివృద్ధి అనిపించిన విషయాలే నేడు తప్పుగా కనిపించడం కాదు శోచనీయమన్నారు. ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి ద్వారా సన్నకారు రైతులకు నేరుగా బ్యాంకు ఖాతాలోకే నిధులను బదిలీ చేయడం అత్యద్భుతమైన నిర్ణయం అన్నారు.

# ఘనంగా వనదుర్గమ్మవారి ఆలయంలో చండీ హోమం

అన్నవరం: తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానంలో వనదేవతగా పూజలు అందుకొంటున్న వనదుర్గమ్మవారి గుడిలో శుక్రవారం ఘనంగా చండీ హోమం నిర్వహించారు. ఉదయం 9గం.లకు విఘ్నేశ్వరుని పూజా, పుణ్యవచనం అమ్మవారికి మూల, మంత్ర జపములు చండీ సప్తపతి పారాయణములు నిర్వహించారు. 11గం.లకు పూర్ణహుతి గావించారు. పూజా కార్యక్రమాలను చల్ల పల్లి. ప్రసాద్ శర్మ, కూచిభట్ల.ప్రసాద్, కొంపెల్ల.మూర్తి మరియు వేదపండితులు, అర్చకులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏసి ఈరంకి.జగన్నాధరావు, పాలకమండలి సభ్యులు కొత్త.కొండబాబు, సూపరింటెండెంట్ గొల్లు.సత్యనారాయణ, టెంపుల్ ఇన్ స్పెక్టర్ సుబ్రహ్మణ్యం, టీడీపీ టౌన్ అధ్యక్షుడు వీర్ల.సూరిబాబు మరియు ఆలయ సిబ్బంది, గ్రామ ప్రజలు, భక్తులు పాల్గొన్నారు. వేదపండి తుల వేదాశీస్సులు అనంతరం భక్తులకు తీర్ధ, ప్రసాదాలు అందజేసారు.

# జర్నలిస్టులకు గృహాలు మంజూరు చేయాలి కలెక్టర్‌కు వినతి



కాకినాడ : జర్నలిస్టులకు గృహాలు మంజూరు చేయాలని కార్తికేయ మిశ్రాకు వినతి పత్రం అందజేసారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలోపాత్రికేయులు కలెక్టర్‌ను కలసి తమ సమస్యలను విన్నవించారు. అర్హులైన జర్నలిస్టులకు గృహాలు మంజూరు చేయాలని, చాలా మందికి 20సంాలపైబడి అద్దె గృహాలలో నివాసం ఉంటున్నామని తమకు అద్దె చెల్లించడం భారంగా ఉందని, తమకు ఏవిధమైన ఇళ్ళస్థలాలు లేవని తెలిపారు. దీంతో కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. రాయవరపు ప్రభాకర్, మోహన్ రావు, వెంకట్, గుండు శ్రీనివాస్, మోహన్, కే .శ్రీనివాస్ తదితరులు కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించారు.

# సారా రహిత సమాజం నిర్మించాలి

## సిఐ నాగభూషణం

పెద్దాపురం: సారా రహిత సమాజ నిర్మాణానికి అందరూ కృషిచేయ్యాలని పెద్దాపురం ఎక్సైజ్ సి.ఐ.పి. నాగభూషణం తెలిపారు. మండలంలోని ఆనూరు గ్రామంలో సారా నిర్మూలనకు, బెల్టు దుకాణాలపై అవగాహన సదస్సు నిర్వహించారుజ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సారా నిర్మూలనకు ప్రజల సహకారం ఎంతో అవసరమని, సారా విక్రయిస్తున్న, ప్రోత్సహిస్తున్న అధికారులకు సమాచారం అందించాలని కోరారు. సమాజ అభివృద్ధికి, ప్రజల ఆరోగ్యానికి మనవంతు సహకారం అందించా లని అప్పుడే అక్రమ సారా అమ్మకాలకు అడ్డుకట్ట వేయగలమని నాగభూషణం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు కృష్ణప్రసాద్, సుబ్రమణ్యం, సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# రైతులకు లబ్ధి కలిగించేలా కేంద్ర బడ్జెట్

## బిజెపి కన్వీనర్ రాజాన సన్యాసినాయుడు



అచ్యుతాపురం : చిన్న, సన్నకారు రైతులకు లబ్ధి కలిగించేలా ప్రధాని నరేంద్ర మోడీ ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి సంక్షేమ పతకం ప్రవేశ పెట్టడం గొప్ప విషయ మని యలమంచిలి నియోజక వర్గ బిజెపి కన్వీనర్ రాజాన సన్యాసినాయుడు అన్నారు. శు క్రవారం స్థానిక బిజెపి కార్యలయంలో కార్యకర్తల సమా వేశంలో ఆయన మాట్లాడుతూ రైతులతో పాటు అన్ని వర్గాలవారికి బిజెపి ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మేరుగు కాసుబాబు, కూంద్రపు శ్రీనివాసరావు, పెట్ల సత్యారావు తదితరులు ఉన్నారు.

# ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి



విశాఖపట్నం: ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఉత్తరాంధ్రలోని ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని, ఉత్తరాంధ్ర ఉపాధ్యా య నియోజకవర్గ ఎమ్మెల్సీగా పోటీచేస్తున్న నూకల సూర్యప్రకాష్ పేర్కొన్నారు. శుక్రవారం విజెఎఫ్ ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో నూకల సూర్యప్రకాష్ మాట్లాడు తూ ప్రభుత్వ ఉపాధ్యాయునిగా ఇంకా పదిన్నర సంవత్సరాల సర్వీసు ఉండగా స్వచ్ఛంద పదవీ విరమణ చేసి ఎమ్మెల్సీగా పోటీ చేయడానికి వచ్చానన్నారు. తనును ఎన్నుకుంటే దశాబ్దా లుగా ఉపాధ్యాయు సంఘాల నాయకుల సమ స్యలపై ప్రభుత్వం వేసిన ముడి విప్పి ఏకీకృత సర్వీస్ రూల్స్ సమస్యను పరిష్కరించి అందరికీ న్యాయం చేయడానికి కృషిచేస్తానన్నారు. పాత పెన్షన్ విధానం సాధించడానికి కృషి చేస్తానన్నారు. ఉద్యో గులకు రావలసిన బకాయిలు వచ్చేటట్లు, నాణ్యమైన విద్య, వైద్యం ప్రజలందరికి అందుబాటులోకి రావడానికి కృషి చేస్తానన్నారు. స్కూల్ అసిస్టెంట్, తెలుగు, హిందీ, పిడి ఇలా ప్రమోష న్స్ ఫీడర్ కేడర్లో ఉన్న గ్రేడ్ టు ఎల్‌పిపిటిలకు ప్రమోషన్లు ద్వారా ఇచ్చే విధంగా ప్రభుత్వంపై వత్తిడి తేవడానికి కృషి చేస్తానన్నారు. ఉపాధ్యాయ సంఘాలు వారి సమస్యల పరిష్కా రానికి చేయ బోయే ప్రతి కార్యక్రమానికి వెన్నుదన్నుగా ఉండి తోడ్పాటు అందిస్తామని పేర్కొన్నారు.

# జాతీయ రహదారి దిగ్బంధం




మధురవాడ : ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యక హోదా కోరుతూ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన బంద్‌లో భాగంగా సిపిఎం, సిపిఐ ఆధ్వర్యంలో శుక్రవారం కొమ్మాది కూడలి నుంచి మధురవాడ జాతీయ రహదారి వరకు భారీ ర్యాలీ జరిగింది. ఈ సందర్భముగా మధురవాడ జాతీయ రహ దారిపై నిరసనకారులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ నాయకులు డి.అప్పలరాజు మాట్లాడుతూ విభజన హామీని తక్షణమే నెరవేర్చి ఆంధ్రప్రదేశ్‌కు న్యాయం జరిగేలా చేయాలనీ లేకుంటే ఉద్యమం మరింత ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ,సిపిఎం నాయకులూ పి. రాజ్ కుమార్ ,డి భారతి, ఏ.గురుమూర్తిరెడ్డి, సిపిఐ నాయకులూ వీ.సత్యనారాయణ, వేళంగిరావు, ఎం సన్నిపాత్రుడు తదితరులు పాల్గున్నారు

# నాయకులకు ఏపీ ఎన్‌జీవోల ఘన సత్కారం



కాకినాడ : ఆంధ్ర ప్రదేశ్ సాంఘిక సంక్షేమశాఖ మినిస్టర్ స్టాప్ నాయకులుగా ఎన్నికైన కొండేపూడి సుబ్బారావు తదితరు లను ఏపీ ఎన్జీవో ఉపాధ్యక్షుడు జెఎసి ఛైర్మన్ ఆశీర్వా దం దుశ్శా లువాలతో ఘనంగా సత్కరిం చారు. రాష్ట్ర సహ-అధ్యక్షుడిగా కొండేపూడి సుబ్బారావు, ఉపాధ్య క్షుడు పి టి దొర, నిర్వాహక వర్గ సభ్యు డు వరప్రసాద్ తదితరలను ఆశీర్వాదం తదితర నాయకులు సత్కరించారు. ఈ సందర్భంగా బూరిగ ఆశీర్వాదం మట్లాడుతూ మంచి నాయ కత్వం పోరాటంతోనే సాధ్యమన్నారు. సహోద్యో గుల సంక్షేమం కోసం పాటుపడుతూ వారికి అండదండలుగా ఉండాలని కోరారు. ఐక్యతతో ఏదైనా సాధించవచ్చని, సమస్యలపై స్పందించి సత్వర పరిష్కార దిశగా నాయకులు అడుగులు ముందుకు వేయాలన్నారు. అనంతరం రాష్ట్ర సహ అధ్యక్షులు కొండేపూడి మాట్లాడుతూ తమపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా అన్ని విధాలుగా తమ వంతు సహాయ సహకారాలు అందింస్తూ సంఘాభివృద్ధికి, ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి శక్తి వంచన లేని సేవలందిస్తానన్నారు.

# ప్రత్యేక హెూదా కోసం పది రోజుల ఆందోళన

## తెలుగుయువత నేతలు చెరుకూరి, బోళ్ళ, దంతులూరి



అమలాపురం : ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హెూదా సాధన కోసం, విభజన చట్టంలోని హామీల అమలు కోసం తెలుగుయువత ఆధ్వర్యంలో పది రోజుల పాటు ఆందోళన కార్యక్రమాలు నిర్వ హించనున్నట్లు తూర్పు గోదావరి జిల్లా తెలుగుయువత ఉపాధ్యక్షులు చెరుకూరి సాయిరాం, కార్య నిర్వాహక కార్య దర్శులు బోళ్ళ వెంకట రమణ, దంతులూరి శ్రీనివాసరాజు (వాసురాజు) తెలిపారు. శుక్రవారం నాడు అమలాపురంలో వారు విలేఖరులతో మాట్లాడుతూ తెలుగుయువత రాష్ట్ర అధ్యక్షులు దేవినేని అవినాష్ పిలుపు మేరకు ఫిబ్రవరి 2వ తేదీ నుండి 11వ తేదీ వరకూ ప్రత్యేక హెూదా సాధన ఉద్యమం నిర్వహిం చనున్నట్లు వెల్లడించారు. ఫిబ్రవరి 2వ తేదీన యువతతో మానవ హారాలు, 3వ తేదీన రహదారుల వెంట మొక్కలు నాటడం, 4వ తేదీన క్యాండిల్ ర్యాలీలు 5వ తేదీన గాంధీ విగ్రహం నుండి అంబేద్కర్ విగ్రహం వరకూ ఆయా ప్రాంతాల్లో సైకిల్/ బైక్ ర్యాలీలు నిర్వ హిస్తామని వారు తెలిపారు. ఫిబ్రవరి 6వ తేదీన తెలుగుయువత సమా వేశం నిర్వహించి ప్రత్యేక హెూదా గళం విప్పుతామని చెప్పారు. ఫిబ్ర వరి 7వ తేదీన ఆయా కేంద్రాల్లో తెలుగుయువత కార్యకర్తలు మౌన దీక్ష చేపడతామని, 8వ తేదీన రోడ్లు ఊడ్చి నిరసన తెలియజేస్తామని తెలిపారు. 9వ తేదీన నల్ల దుస్తులు, నల్ల రిబ్బన్లు ధరించి నిరసన తెలియజేస్తామని ప్రకటించారు. 10వ తేదీన దేవాలయాలు, మసీదులు, చర్చిల్లో ప్రత్యేక హెూదాను ఆకాంక్షిస్తూ సర్వమత ప్రార్థనలు నిర్వహిస్తామన్నారు. 11వ తేదీన ఢిల్లీలో చంద్రబాబు దీక్షకు కూర్చుంటున్న నేపథ్యంలో జిల్లాల వారీగా తెలుగుయువత ఆధ్వర్యంలో చంద్రబాబుకు మద్దతుగా నిరాహార దీక్షలు చేస్తామని సాయిరాం, వెంకట రమణ, వాసురాజు వెల్లడించారు.

# సిటు భవన నిర్మాణ కార్మికుల సంఘం భూ సమస్యపై ధర్నా




సింహాచలం : సింహాచలం మెయిన్ రోడ్ జంక్షన్‌లో పంచగ్రామాల భూసమస్య పరిష్కారం కోరుతూ సీఐటియూ భవననిర్మాణ కార్మిక సంఘం ఆద్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్బంగా ధర్నాకి అద్యక్షత వహించిన ముద్దాడ రమణగారు మాట్లడుతూ ఈ టిడిపి ప్రభుత్వం వచ్చినవెంటనే సమస్య పరిష్కరిస్తామని చెప్పి ఇప్పటికి పరిష్కారం కాలేదని ఈ ప్రభుత్వం మరో రెండునెలల కాలంలో ఈ భూసమస్యపరిష్కరించకపోతే భవ న నిర్మాణ కార్మికులు తిరగబడి ఈ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పంచగ్రామాలు తిరుగుతూ మా సమస్యపరిష్కరించేవారికి వోటువేయాలని ప్రచారం చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మికసంఘం అద్యక్షులు కార్యదక్షులు ఎం. రామునాయుడు పి సత్యనారయణ ఎం. నారాయణస్వామి ఎం రాము జి అప్పలరాజు ఎస్ కాంతం కె దుర్గా మరియు భారీఎత్తున ఇండ్ల యజమానులు భవన నిర్మాణకార్మికులు పాల్గొన్నారు.

# ప్రజలవద్దకే నాణ్యమైన వైద్య సేవలు

- విజయవంతంగా 100 ఉచిత వైద్య శిబిరాలు
- లక్ష మందికి పైగా రోగులకు ఎమ్‌పిఎమ్ ట్రస్ట్ ఆరోగ్యపరీక్షలు
- 5 వేలమంది ఉచితంగా కళ్లజోళ్ల పంపిణీ
- దంత పరీక్షలకు హాజరైన 10 వేల మంది
- ఎమ్‌వివిఎస్ మూర్తి స్ఫూర్తితో వైద్యశిబిరాలను కొనసాగిస్తాం
- గీతం అధ్యక్షుడు ఎమ్. శ్రీభరత్



సాగర్‌నగర్: వైద్య పరీక్షలు చేయించుకోవడానికి ఇంటినుంచి రవాణాఛార్జీలు కూడా భరించలేని స్థితిలో ఎందరో పేదప్రజలు రోగాలను మౌనంగా భరిస్తున్నారు, ఆకర్షణీయ నగరంలో ఈ దుస్థితిని పారద్రోలాలంటే ప్రజల వద్దకే నిరంతరం మన సేవలు అందుబాటులో ఉండాలి. ఏడాది క్రిందట స్వర్గీయ డాక్టర్ ఎమ్.వి.వి.ఎస్.మూర్తి పెద్దల సమక్షంలో వెల్లడించిన అభిప్రాయం ఇది. ఉచితంగా వైద్య శిభిరాలను ఏర్పాటు చేయిడానికి ఎమ్.పి.ఎమ్. ట్రస్టు మరియు ఎన్‌టిఆర్ సేవా సమితి ట్రస్టుతో కలసి 100 ఉచిత వైద్య శిభిరాలను నిర్వహించడం ద్వారా విశాఖ నగరంలోని లక్ష మంది ప్రజలకు ఆరోగ్య సేవలు అందించడం విశేషం. పక్కా ప్రణాళికతో నగరపాలక సంస్థ వార్డుల పరిధిలో వైద్య శిభిరాలను ఏర్పాటుచేయడమే కాక తీవ్ర అనారోగ్యంతో అవస్థలు పడుతున్న వారిని గుర్తించి వారిని గీతం ఆస్పత్రికి ఉచిత రవాణా ద్వారా తీసుకు వెళ్ళి అత్యవసర సేవలు అందించటం గమనార్హం.

గీతం దంత వైద్య కళాశాల ఆసుపత్రి, జిమ్‌సర్ ఆసుపత్రి వైద్య నిపుణులు, పెద్ద ఎత్తున సిబ్బంది ఈ వైద్య శిబిరాలలో పాల్గొని సహకారం అందిస్తున్నారు. వైద్య శిభిరాలలో భాగంగా దంత పరీక్షలు, కంటి వైద్య పరీక్షలు, స్త్రీ సంబంధిత పరీక్షలు, సాధారణ పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఇప్పటివరకు 15 వేల మందికి ఈ ఉచిత వైద్య శిభిరాల ద్వారా కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి 5 వేల వరకు ప్రత్యేకంగా కళ్ళజోళ్ళు తయారు చేయించి వారినివాస ప్రాంతాలకు వెళ్ళి కళ్ళ జోళ్ళును పంపిణీ చేశారు. అలాగే దంత పరీక్షలు చేయించుకున్నవారకి కట్టుడు పళ్ళను అమర్చడం ఇతర శస్త్ర చికిత్సలను అందిస్తున్నారు. ప్రతి ఉచిత వైద్య శిభిరంలోని మందులను సైతం అక్కడికక్కడే పంపణీ చేస్తుండటం ప్రజను విశేషంగా అకర్షిస్తోంది.

**వైద్య శిబిరాలను కొనసాగిస్తాము: శ్రీభరత్**



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు స్వర్గియ అన్న నందమూరి తారక రామారావు పిలుపు స్ఫూర్తిగా ఎమ్‌పిఎమ్ ట్రస్ట్ ఆద్వర్యంలో ప్రారంభమైన ఉచిత వైద్య శిభిరాలను ఇక పైనా



కొనసాగిస్తామని గీతం అధ్యక్షుడు ఎమ్.శ్రీభరత్ ప్రకటించారు. స్థానిక 13వ వార్డులోని సీతంపేట వద్ద శుక్రవారం 101వ వైద్య శిభిరాన్ని ఆయన ప్రారంభించారు. ఎమ్‌పిఎమ్ ట్రస్టు ద్వారా ఎన్‌టిఆర్ సేవా సమితి కార్యకర్తలు అందించిన సహకారం మరవలేనిది అన్నారు. వృద్దులు, మహిళలు, చిన్న పిల్లలు ఈ వైద్య శిభిరాల ద్వారా ప్రయోజనం పొందడం ఎంతో అనంధాన్ని కలిగిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో ఇ.వాసు, ఈ. వెంకటలక్ష్మి, పి.గిరి, ట్రస్టు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## జనాకర్షక బడ్జెట్..

( మొదటి పేజీ తరువాయి )

గ్రామాల్లో పట్టణ సదుపాయాలు కల్పిస్తాం
పీఎం గ్రామ సడక్ యోజన ద్వారా రోడ్ల నిర్మాణం పెరుగుదల
మారుమూల ప్రాంత గ్రామాలకూ బస్సులు
దేశవ్యాప్తంగా అన్ని గ్రామాలకూ విద్యుత్ సౌకర్యం
143 కోట్ల ఎల్ఈడీ బల్బులు అందించాం
ఆయుష్మాన్ భారత్ ప్రపంచంలోనే అతిపెద్ద ఆరోగ్య బీమా పథకం
హర్యానాలో కొత్తగా ఎయిమ్స్ ఏర్పాటు
రైతులకు కనీస మద్దతు ధర 50 శాతం పెంచాం
రైతుల ఆదాయం రెట్టింపు
చిన్న సన్నకారు రైతుల కోసం పీఎం కిసాన్ పథకం
రైతులకు ఏడాదికి ఎకరాకు రూ.6వేలు పంటసాయం
రైతుల ఖాతాల్లోకి నేరుగా నిధులు
నిధులు మొత్తం కేంద్ర ప్రభుత్వమే ఇస్తుంది
దీని వల్ల 12కోట్ల రైతు కుటుంబాలకు లబ్ధి
2018 డిసెంబర్ నుంచే ఈ పథకం అమలు
మొదటి విడతగా రూ.2వేలు తక్షణమే ఇస్తాం
మొత్తం మూడు విడతల్లో రైతుల ఖాతాల్లో నిధులు జమ
గోవుల సంతతి పెంచడానికి కామధేను పథకం
కామధేను పథకానికి రూ.750కోట్లు
గోరక్షణ కోసం ఎలాంటి చర్యలు తీసుకోవడానికైనా సిద్ధం
ప్రత్యేక మత్స్య శాఖ ఏర్పాటు చేస్తాంపశు, చేపల పెంపకం రైతులకు రెండు శాతం వడ్డీ సబ్సిడీ
ప్రకృతి వైపరీత్యాల బాధిత రైతులకు రెండు శాతం వడ్డీ రాయితీ
సకాలంలో రుణాలు చెల్లిస్తే మరో మూడు శాతం వడ్డీ రాయితీ
జీడీపీలో 42శాతం శ్రామికుల నుంచే వస్తోంది
ప్రధానమంత్రి శ్రమ్ జ్యోతి మాన్‌ధన్‌పేరుతో కొత్త పెన్షన్
కనీస పెన్షన్ రూ.3వేలు
18ఏళ్లు దాటినవారు నెలకు రూ.55, 39 ఏళ్లు దాటిన వారు నెలకు రూ.100 చెల్లిస్తే ప్రభుత్వం అంతే మొత్తంలో పిఎఫ్‌కు జమచేస్తుంది
గ్రాట్యుటీ రూ.20 లక్షలకు పెంపు
కిసాన్ క్రెడిట్ కార్డు కింద రుణాలు
ముద్ర స్కీం కింద రుణాలకు రూ.7 లక్షల కోట్లు
గ్రాట్యుటీ పరిధి రూ.10 లక్షల నుంచి రూ.30 లక్షలకు పెంపు
మహిళల నేతృత్వంలో మహిళాభివృద్ధి జరుగుతోంది
గ్రామీణ మహిళల సామాజిక పరిస్థితులు మెరుగుపరుస్తాం
ఇప్పటికే 6కోట్ల గ్యాస్ కనెక్షన్లు ఇచ్చాం, 8కోట్లకు పెంచుతాం
స్టార్టప్స్‌లో దేశం రెండోస్థానంలో ఉంది
2019-20లో రక్షణ బడ్జెట్ రూ.3లక్షల కోట్లు దాటుతుంది
అవసరమైతే మరిన్ని నిధులిస్తాం
ప్రపంచంలోనే అత్యధిక హైవేలున్న దేశం మనది
దశాబ్దాలుగా అగిపోయిన హైవేలు మేం పూర్తి చేశాం
రైల్వేలు బాగా మెరుగుపర్చాం
కాపలా లేని లెవల్ క్రాసింగ్‌లే లేవు
వందే భారత్ ఎక్స్‌ప్రెస్ త్వరలో పట్టాలు ఎక్కుతుంది
మిజోరాం, మేఘాలయ రాష్ట్రాలను రైల్వేతో అనుసంధానం చేశాం
బ్రాడ్ గేజ్‌లో కాపలా లేని గేట్లను తొలగించాం
మొబైల్ డేటా వినియోగం 50రెట్లు పెరిగింది
వాయిస్‌కాల్ ఖర్చు మనదేశంలో అతితక్కువ
సౌరశక్తి ఉత్పత్తి 10రెట్లు పెరిగింది
లక్షల ఉద్యోగాలు వస్తున్నాయి
రైల్వే క్యాపిటల్ ఔట్ లే రూ.64,500కోట్లు
ఈఎస్‌ఐ పరిమితి రూ.15వేల నుంచి రూ.21వేలకు పెంపు
ప్రత్యక్ష పన్నుల వ్యవస్థను సరళీకృతం చేస్తాం
24గంటల్లో ఆదాయపన్ను రీఫండ్ వచ్చేలా చూస్తాం
ఆన్‌లైన్ వ్యవస్థను పటిష్టం చేస్తాం
రాష్ట్రాల పన్నుల వృద్ధిరేటు తగ్గితే లోటు కేంద్రం పూరిస్తుంది
ప్రత్యక్ష పన్నుల రాబడి 6.38లక్షల కోట్లకు పెరిగింది
2013-14నాటితో పోల్చితే దాదాపు రెట్టింపయింది
వచ్చే ఐదేళ్లలో మనది 5 ట్రిలియన్ డాలర్ల ఆర్థికవ్యవస్థ అవుతుంది
ఎనిమిదేళ్లలో 10 ట్రిలియన్ డాలర్లవుతుంది
ఈజ్ ఆఫ్ లివింగ్‌ను మెరుగుపర్చేందుకు మౌలికసదుపాయాలు కల్పిస్తాం
సినిమా థియేటర్లపై జీఎస్టీ 12శాతానికి తగ్గింపు
భారత్‌లో తీసే సినిమాలకు సింగిల్ విండో క్లియరెన్స్
ఎలక్ట్రికల్ కార్ల తయారీకి, అమ్మకాలకు ప్రోత్సాహం
చమురు వాడకం తగ్గితే దిగుమతులు తగ్గుతాయి
ఆర్థికభారం తగ్గుతుంది కాబట్టి ఆదిశగా చర్యలు
మేకిన్ ఇండియాలో భాగంగా ఆటో మొబైల్స్, డిఫెన్స్ రంగాలకు పోత్సాహకాలు
2022 నాటికి అంతరిక్షంలోకి మానవుడిని పంపే గగన్‌యాన్ పథకం
కనిష్ఠ ప్రభుత్వ జోక్యంతో గరిష్ఠ పాలన అందిస్తాం
జాతీయ విద్యా స్కీమ్‌కు రూ.38,570కోట్లు
ఎస్సీ, ఎస్టీ సంక్షేమానికి 76,800కోట్లు
ఈశాన్య రాష్ట్రాలకు రూ.58,166కోట్లు కేటాయింపు
రూ.5లక్షల వరకు పూర్తి ఆదాయ పన్ను మినహాయింపు
పీఎఫ్ ఇతర సేవింగ్స్ స్కీమ్‌లలో ఇన్వెస్ట్ చేసేవారికి రూ.6.5లక్షల వరకు మినహాయింపు
రెండిళ్లు ఉన్నప్పటికీ అద్దెపై పన్ను మినహాయింపు
స్టాండెడ్ డిడక్షన్ రూ.50వేలకు పెంపు
3కోట్ల మంది మధ్యతరగతి వర్గాలకు ఊరట

## భీమిలి బీచ్‌ను పరిశీలించిన ఆర్డీఓ తేజ్ భరత్



భీమునిపట్టణం : ఈ నెల 4న జరిగే మహోదయ పుణ్య స్నానాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆర్డీఓ తేజ్ భరత్ తెలిపారు. శుక్రవారం ఉదయం బీచ్ ను పరిశీలించారు అనంతరం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహోదయ పుణ్య స్నానాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని, భక్తులకు ఇబ్బందులు లేకుండా మంచినీరు, ఆహారాలను స్వచ్ఛంద సంస్థ లకు తెలియపరచాలని వారితో సమావేశం ఏర్పాటు చేయమని జోనల్ కమిషనర్ పి.దుర్గాప్రసాద్ ఆదేశించారు.

అలాగే వైద్య సదుపాయం, అందుబాటులో ఉండాలని అంతే కాకుండా స్నానాలు చేసిన భక్తులకు ఎలాంటి ప్రమాదాలు జరగకుండా గజ ఈతగాళ్ళను ఏర్పాటు చేయాలని మత్స్యశాఖ అదికారులకు తెలిపారు. ఆలాగే మహిళలకు దుస్తులు మార్చుకోవడానికి తగిన షేడ్ లు ఏర్పాటు చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో డిఎల్ డీఏ చైర్మన్ గాడు వెంకటప్పడు జోనల్ కార్యాలయం ఏసీపీ ఎన్.హరిబాబు,ఎం.పి.పి యరబాల కృష్ణ వేణి, రాష్ట్ర అర్చక సమాఖ్య ఉపాధ్యక్షులు సింగరాచార్యులు, భీమిలి సి.ఐ. మండల విస్తరణాదికారి ఆర్.వి.ఎల్.ఎన్.కుమార్, ఎండోమెంట్ అదికారి భీమిలి తగరపువలస డివిజన్ టీడీపీ అధ్యక్షులు గంటానూకరాజు,కొప్పల రమేష్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కొండ వారి ప్రాంతాల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు



ములగాడ: పారిశ్రామిక ప్రాంతం 49 పరిధిలోగల త్రినాథ్ పురంలో శుక్రవారం జన్మభూమి కమిటీ సభ్యులు ఏర్పాటుచేసిన కొండ వారి ప్రాంతాల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన కు వార్డు అధ్యక్షులు మజ్జి సోమేశ్ పాల్గొని శంకుస్థాపన చేశారు ఆయన మాట్లాడుతూ కొండ వారి ప్రాంతాలలో రోడ్లు కాలువలు మెట్లు లేక చాలామంది పేద ప్రజలు రాకపోకలు సాగించడానికి చాలా ఇబ్బందులు పడుతున్నారు దీన్ని దృష్టిలో పెట్టుకుని పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గణబాబు చొరవతో ఆయన అధికారులతో చర్చించి సుమారుగా 30 లక్షల రూపాయలు వ్యయంతో పనులు ప్రారంభిస్తున్నామని తెలుగుదేశం పార్టీ అధికారం లోకి వస్తే ఇంకా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని ఆయన అన్నారు. ఈ కార్య క్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు నీలపు జోగి బాబు లారా రామారావు సంధ్య పాల్గొన్నారు.

## ఎన్టీపీసీ నిధులుతో రావాడలో అర్వోప్లాంట్



పరవాడ: పరవాడ మండలము రావాడ పంచాయితీలో అర్వోప్లాంట్ స్దానికఎమ్మేల్యేబండారుసత్యనారాయణ మూర్తి చేతులుమీదగాశంకుస్థాపన చేసారు. ఈ సందర్భంగా అయన మాట్లడుతూ ఎన్టీపిసి సేవలును కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎన్టీపిసి జిజిఎమ్ ఏ.అర్ .మైతి, ఎంపిపి మాసవరపుఅప్పలనాయుడు, జడ్పిటిసి సభ్యులు పైల జగన్నాదరావు, జిల్లా తెలుగుయువతఅర్గనైజింగ్ కార్యదర్శి వియ్యపుచిన్నా,అర్ డభ్లూయస్ ఎఇ షణ్ముఖ, పైలరమణమరియు మండలములో గలఅదికారులు, నాయకులు మరియు ఎన్టీపిసి సిబ్భంది తదితరులు పాల్గొన్నారు.

## దివిస్ కంపెనీ విధానాలు మరియు స్థానిక సమస్యల పై జనసేన సమావేశం



భీమునిపట్నం : తగరపువలస జంక్షన్ లో నిరాహారదీక్ష అనంతరం సాయంత్రం 5 గంటలకు బహిరంగ సభ తోపాటు తగరపువలస మెయిన్ రోడ్ లో నిరసన కవాతు నిర్వహించారు. జనసేన నాయకులు, జనసైనికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా అలివర్ రాయి మాట్లాడుతూ స్థానికులకు ఉద్యోగాలు ప్రకృతి వనరులను అనధికారికంగా అతి పెద్ద మోతాదులో వాడటం మత్స్య సంపద పై కాలుష్య ప్రభావం కాలుష్యం మరియు జ్యూట్ మిల్, బస్ డిపో, పద్మనాభ మండల కరువు ఇతర స్థానిక సమస్యలువీటిపై జనసేన ప్రశ్నిస్తోంది, దివిస్ యాజమాన్యశీ మరియు ప్రభుత్వ వైఖరిని ఖండిస్తూ చేపట్టుతున్న నిరాహార దీక్ష మరియు నిరసన కవాతు పై కార్యక్రమం కి సి.ఐ.టి యూ వారు మద్దతి తెలిపారని తెలియజేశారు.

# కామధేను పథకం ద్వారా గో రక్షణకు అధిక ప్రాధాన్యత

గోయల్

న్యూఢిల్లీ: గోవుల సంతతి పెంచడానికి మోదీ సర్కార్ కాముధేను పథకాన్ని ప్రవేశపెట్టింది. ఈ పథకానికి రూ. 750 కోట్లు కేటాయించారు.

గో రక్షణ కోసం ఎలాంటి చర్యలు తీసుకోడానికైనా సిద్ధమని గోయల్ ప్రకటించారు. ఆవుల కోసం ప్రత్యేకంగా పథకాన్ని ప్రవేశపెట్టడం ద్వారా మోదీ ప్రభుత్వం స్పష్టమైన రాజకీయ సంకేతాన్ని ప్రకటించింది. ఇప్పటికే ఆర్థికంగ వెనుకబడిన వర్గాలకు 10శాతం రిజర్వేషన్ కల్పించిన మోదీ సర్కార్ కామధేను పథకం ద్వారా మరో అడుగు ముందుకేసింది. గోమాత కోసం ప్రత్యేకంగా పథకం ప్రవేశపెట్టడం ద్వారా స్పష్టమైన రాజకీయ సంకేతం పంపింది.

మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి గో సంరక్షణ పేరుతో దేశ వ్యాప్తంగా దాడులు పెరిగిపోయాయి. అసాంఘిక శక్తులు దాడులకు తెగబడుతున్నాయి. అయితే ఈ దాడులను సమర్థించమని గతంలో మోదీ చెప్పారు.

ఇప్పుడు గోమాత పథకంతో నాలుగున్నరేళ్లుగా జరుగుతున్న కార్యకలాపాలన్నీ తమ దృష్టిలో ఉన్నాయని మోదీ ప్రభుత్వం పరోక్షంగా ఒప్పుకున్నట్లయింది. ఇది పూర్తిగా రాజకీయ ఎజెండా అని స్పష్టమవుతోంది.






## ఇది ఓట్లకోసం పెట్టిన బడ్జెట్

మాజీ కేంద్ర మంత్రి చిదంబరం ఘాటు స్పందన

న్యూఢిల్లీ : కేంద్ర ఆర్థిక మంత్రి పీయూష్ గోయల్ శుక్రవారం లోక్‌సభకు సమర్పించిన బడ్జెట్‌పై కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ కేంద్ర మంత్రి పి. చిదంబరంఅన్నారు



















VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of VIJAYABHANU PUBLICATIONS PVT. LTD., Published and Printed at VIJAYABHANU PRESS, D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com